ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు ,
జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి
పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 02 సంచిక -187 | పేజీలు - 8 | వెల - 03/- | బుధవారం15 అక్టోబర్ 2025

# విశాఖకు గూగుల్ డేటా సెంటర్



ఆనాడు హైదరాబాద్‌కు మైక్రోసాఫ్ట్
ఇప్పుడు విశాఖకు గూగుల్ డేటా సెంటర్
సాంకేతికతలో నూతన ఆవిష్కరణలు వస్తున్నాయి
ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో చంద్రబాబు






న్యూఢిల్లీ, **(రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 14)** ఐటీ దిగ్గజ సంస్థ గూగుల్ విశాఖలో అడుగుపెడుతోందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. గతంలో హైదరాబాద్‌లో హైటెక్ సిటీని అభివృద్ధి చేశామని.. ప్రస్తుతం విశాఖను ఐటీ హబ్‌గా తీర్చిదిద్దబోతున్నట్లు చెప్పారు. విశాఖపట్నంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుపై దిల్లీలో ఆ సంస్థతో ఏపీ ప్రభుత్వం ఒప్పందం సందర్భంగా 'భారత్ ఏఐ శక్తి' పేరిట నిర్వహించిన కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, అశ్వినీ వైష్ణవ్, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్, గూగుల్ ప్రతినిధులు పాల్గొన్నారు. ఆనాడు హైదరాబాద్‌కు మైక్రోసాఫ్ట్ తీసుకొచ్చాం. ప్రస్తుతం విశాఖకు గూగుల్‌ను తీసుకొస్తున్నాం. సాంకేతికతలో నూతన ఆవిష్కరణలు వస్తున్నాయి. డిజిటల్ కనెక్టివిటీ, డేటా సెంటర్, ఏఐ, రియల్‌టైమ్ డేటా కలెక్షన్లు ముఖ్యమైనవి.

మిగతా 2లో...

## బానకచర్ల విషయంలో ఏపీ ప్రభుత్వాన్ని నిలువరించండి



బానకచర్లపై పోలవరం - బనకచర్ల లింకు ప్రాజెక్టు విషయంలో లేఖ రాసిన తెలంగాణ
బనకచర్ల లింక్ ప్రాజెక్టు విషయంలో గతంలోనే ఫిర్యాదు చేసినట్లు లేఖలో వెల్లడి
టెండర్, భూసేకరణ విషయంలో ముందుకు వెళ్లకుండా చూడాలని విజ్ఞప్తి

2లో.



## ఇది దళితుల సమస్య..
### ఐపీఎస్ పూరన్ కుమార్ మృతిపై రాహుల్ సంచలన వ్యాఖ్యలు

ఆత్మహత్య చేసుకున్న ఐపీఎస్ పూరన్ కుమార్ కుటుంబాన్ని పరామర్శించిన రాహుల్ గాంధీ
ప్రణాళికాబద్ధంగా ఆయన కెరీర్‌ను దెబ్బతీశారని విమర్శ
ఇది కుటుంబ సమస్య కాదు, దళితుల సమస్య అని వ్యాఖ్య
ప్రధాని మోదీ, సీఎం సైనీ వెంటనే స్పందించాలని డిమాండ్

2లో.

## పల్లె పండగ 2.0తో గ్రామాల రూపురేఖలు మార్చేయాలి

ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమీక్ష
ఏపీ గ్రామీణ ముఖచిత్రాన్ని పూర్తిగా మార్చేలా ప్రణాళికలు రూపొందించాలని ఆదేశం
తొలి దశ విజయాన్ని స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని సూచన
మంగళవారం క్యాంపు కార్యాలయంలో ఉన్నతాధికారులతో ఉన్నతస్థాయి సమావేశం
పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులకు కీలక దిశానిర్దేశం



2లో.

## మిథున్ రెడ్డి ఆఫీసులపై సిట్ దాడులు

ఏపీ మద్యం కుంభకోణం కేసులో దర్యాప్తు
రాజంపేట వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి ఇళ్లు, కార్యాలయాల్లో సిట్ సోదాలు
హైదరాబాద్, బెంగళూరులోని నివాసాల్లో ఏకకాలంలో తనిఖీలు
ఇది రాజకీయ కక్ష సాధింపేనని తీవ్రంగా ఖండించిన వైసీపీ నేతలు

**(రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 14అమరావతి )** ఏపీ లిక్కర్ స్కాం కేసు దర్యాప్తులో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి లక్ష్యంగా మిగతా 2లో...



## విద్యుత్ ఉద్యోగుల ఆందోళనపై మొండి వైఖరి తగదు: షర్మిల

విద్యుత్ ఉద్యోగుల నిరవధిక సమ్మెకు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు
ప్రభుత్వ మొండి వైఖరి వల్లే ఉద్యోగులు సమ్మెకు దిగారని షర్మిల విమర్శ
జేఏసీ నేతలను వెంటనే చర్చలకు పిలిచి డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్
27 వేల మంది కాంట్రాక్టు సిబ్బందిని విలీనం చేయాలని ప్రభుత్వానికి సూచన



2లో.

## ప్రధాని మోదీ హయాంలో జీరో టెర్రరిజం పాలసీ

2లో.




భారత్ ను కాపాడే బలమైన కవచం ఎన్‌ఎస్‌జీ హబ్ : అమిత్ షా
హర్యానాలోని మానేసర్‌లో ఎన్‌ఎస్‌జీ 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
కమాండోల కోసం ప్రత్యేక శిక్షణా కేంద్రానికి శంకుస్థాపన

న్యూఢిల్లీ, **(రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 14)** ఉగ్రవాదం, వ్యవస్థీకృత నేరాలకు వ్యతిరేకంగా నేషనల్ సెక్యూరిటీ గార్డ్ (ఎన్‌ఎస్‌జీ) దేశానికి ఒక బలమైన రక్షణ కవచంలా పనిచేస్తోందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రశంసించారు. హర్యానాలోని మానేసర్‌లో మంగళవారం జరిగిన ఎన్‌ఎస్‌జీ 41వ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేశ భద్రత కోసం ప్రాణాలు అర్పించిన భద్రతా సిబ్బందికి ఆయన నివాళులర్పించారు. మిగతా 2లో...

## అగ్రనేత మల్లోజుల లొంగుబాటు

### మావోయిస్టు పార్టీకి గట్టి ఎదురుదెబ్బ..

పోలీసులకు లొంగిపోయిన కేంద్ర కమిటీ సభ్యుడు వేణుగోపాల్ రావు
ఆయనతో పాటు మరో 60 మంది కూడా లొంగుబాటు
మహారాష్ట్రలోని గడ్చిరోలిలో పోలీసుల ఎదుట హాజరు
పార్టీ విధానాలతో విభేదాల వల్లే ఈ నిర్ణయమని సమాచారం
దివంగత నేత కిషన్‌జీకి వేణుగోపాల్ స్వయానా సోదరుడు




2లో.

## మాగంటి సునీతకు బిఫామ్ అందించిన కెసిఆర్

హైదరాబాద్, **(రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 14)** జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఉపఎన్నికలో బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలో దిగిన మాగంటి సునీతా గోపీనాథ్ కు పార్టీ అధినేత కేసీఆర్ బీ ఫామ్ అందజేశారు. అదేవిధంగా ఎన్నికల ఖర్చు నిమిత్తం పార్టీ తరపున రూ.40 లక్షల చెక్కును కూడా అందించారు. ఈ సందర్భంగా మాగంటి సునీతా గోపినాథ్ వెంట ఆమె కూతుళ్లు, కుమారుడు, మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మాజీ మంత్రి, సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్,

మిగతా 2లో...



# మిథున్ రెడ్డి ఆఫీసులపై సిట్ దాడులు

(మొదటి పేజి తరువాయి)

ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) దూకుడు పెంచింది. మంగళవారం ఉదయం హైదరాబాద్, తిరుపతి, బెంగళూరులోని ఆయన నివాసాలు, కార్యాలయాలపై నాలుగు సిట్ బృందాలు ఏకకాలంలో మెరుపు దాడులు నిర్వహించాయి. ప్రస్తుతం హైదరాబాద్‌లోని నివాసంలో మిథున్ రెడ్డిని అధికారులు ప్రశ్నిస్తున్నట్లు సమాచారం.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో (2019-2024) మద్యం విధానంలో సుమారు రూ. 3,200 కోట్లకు పైగా అవినీతి జరిగిందని సిట్ ఆరోపిస్తున్న విషయం తెలిసిందే. ఈ కుంభకోణంలో మిథున్ రెడ్డి పాత్ర కీలకంగా ఉందని అధికారులు అనుమానిస్తున్నారు. ఈ తనిఖీల్లో భాగంగా అధికారులు కీలక పత్రాలు, ఆర్థిక లావాదేవీల రికార్డులు, ఎలక్ట్రానిక్ పరికరాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఇప్పటికే ఈ కేసులో మిథున్ రెడ్డిని జూలైలో అరెస్టు చేసి రాజమండ్రి జైలుకు తరలించగా, ఆ తర్వాత ఆయన బెయిల్‌పై బయటకు వచ్చారు. కేసు విచారణలో భాగంగా గతంలోనూ విచారించారు. సిట్ దాఖలు చేసిన 300 పేజీల చార్జ్‌షీట్‌లో మిథున్ రెడ్డిని నాలుగో నిందితుడిగా (ఏ-4) చేర్చారు.మరోవైపు, ఈ దాడులను వైసీపీ తీవ్రంగా ఖండించింది. ఇవి పూర్తిగా రాజకీయ కక్ష సాధింపు చర్యలేనని, చంద్రబాబు ప్రభుత్వం ప్రతిపక్ష నేతలను వేధిస్తోందని ఆ పార్టీ సీనియర్ నేతలు బొత్స సత్యనారాయణ, పేర్ని నాని, అంబటి రాంబాబు తదితరులు ఆరోపించారు. మిథున్ రెడ్డి తన ఆస్తులన్నింటినీ ఎన్నికల అఫిడవిట్‌లో ప్రకటించారని, ఎలాంటి అక్రమాలకు పాల్పడలేదని వారు స్పష్టం చేశారు. తాము న్యాయస్థానాల్లో పోరాడి నిజం నిరూపిస్తామని వైసీపీ నేతలు ధీమా వ్యక్తం చేశారు. కాగా, ఈ కేసును సీబీఐకి అప్పగించాలని మిథున్ రెడ్డి ఇటీవల కేంద్ర హోంమంత్రికి లేఖ రాయడం, అమెరికా పర్యటనకు అనుమతి కోరుతూ పిటిషన్ దాఖలు చేయడం వంటి పరిణామాల నడుమ ఈ సోదాలు జరగడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## పల్లె పండగ 2.0తో గ్రామాల

# రూపురేఖలు మార్చేయాలి

### ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమీక్ష

**(రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 14అమరావతి )**

ఆంధ్రప్రదేశ్ గ్రామాల ముఖచిత్రాన్ని సంపూర్ణంగా మార్చివేసే లక్ష్యంతో 'పల్లె పండగ 2.0' కార్యక్రమానికి పటిష్ఠమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. తొలి దశలో సాధించిన విజయాన్ని స్ఫూర్తిగా తీసుకుని, రెండో దశ కార్యక్రమాలు అంతకుమించి విజయవంతమయ్యేలా చూడాలని ఆయన స్పష్టం చేశారు.మంగళవారం తన క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఉన్నతాధికారులతో పవన్ కల్యాణ్ ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "పల్లె పండగ మొదటి దశ స్ఫూర్తిని కొనసాగిస్తూ, రెండో దశ ప్రణాళికలు రాష్ట్రంలోని పల్లెసీమల రూపురేఖలను సమూలంగా మార్చే విధంగా ఉండాలి" అని దిశానిర్దేశం చేశారు. గ్రామీణ ప్రాంతాల సమగ్రాభివృద్ధే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని సూచించారు.ఈ సమావేశంలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్ కుమార్, కమిషనర్ కృష్ణతేజ, ఓఎస్డీ వెంకటకృష్ణ, ఇంజనీరింగ్ చీఫ్ బాలు నాయక్ సహా పలువురు సీనియర్ అధికారులు పాల్గొన్నారు. పల్లె పండగ 2.0 అమలుకు అనుసరించాల్సిన వ్యూహాలపై సమావేశంలో కూలంకషంగా చర్చించారు.

# ఇది దళితుల సమస్య..

### ఐపీఎస్ పూరన్ కుమార్ మృతిపై రాహుల్ సంచలన వ్యాఖ్యలు

న్యూఢిల్లీ,అ **(రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 14)**

ఇటీవల ఆత్మహత్య చేసుకున్న ఐపీఎస్ అధికారి పూరన్ కుమార్ మృతి వెనుక ప్రభుత్వ వివక్ష ఉందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. హర్యానాలో పూరన్ కుమార్ నివాసానికి వెళ్లిన ఆయన, కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పూరన్ కుమార్ మరణం కేవలం ఒక కుటుంబానికి సంబంధించిన విషయం కాదని, ఇది దళితుల సమస్య అని వ్యాఖ్యానించారు.ప్రభుత్వం ఆయనపై ప్రణాళికాబద్ధంగా వివక్ష చూపిందని, ఆయన మనోధైర్యాన్ని దెబ్బతీసి కెరీర్‌ను నాశనం చేసిందని రాహుల్ ఆరోపించారు. ఈ విషయంలో ప్రధాని నరేంద్ర మోదీ, హర్యానా ముఖ్యమంత్రి నాయబ్ సింగ్ సైనీ తక్షణమే స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం చేస్తామని ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో, నిష్పక్షపాత విచారణ జరిపించడంలో సీఎం సైనీ పూర్తిగా విఫలమయ్యారని ఆయన విమర్శించారు.చనిపోయిన తర్వాత కూడా తన భర్తకు సరైన గౌరవం దక్కలేదని పూరన్ కుమార్ భార్య తనతో చెప్పినట్లు రాహుల్ గాంధీ వెల్లడించారు. ఈ ఘటనపై ప్రభుత్వం బాధ్యత వహించాలని ఆయన స్పష్టం చేశారు. కాగా, ఐపీఎస్ అధికారి పూరన్ కుమార్ ఈ నెల 7న తన సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై రాజకీయంగా దుమారం రేగుతోంది.

# అగ్రనేత మల్లోజుల లొంగుబాటు

### మావోయిస్టు పార్టీకి గట్టి ఎదురుదెబ్బ..

న్యూఢిల్లీ, **(రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 14)**




మావోయిస్టు పార్టీకి అత్యంత కీలకమైన కేంద్ర కమిటీ, పొలిట్‌బ్యూరోలో సభ్యుడిగా ఉన్న అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్ రావు అలియాస్ సోనూ పోలీసులకు లొంగిపోయారు. మహారాష్ట్రలోని గడ్చిరోలిలో ఆయన తన అనుచరులు 60 మందితో కలిసి పోలీసుల ఎదుట లొంగిపోవడం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ఈ పరిణామం మావోయిస్టు ఉద్యమానికి ఊహించని షాక్‌గా విశ్లేషకులు భావిస్తున్నారు.గత కొంతకాలంగా పార్టీ అనుసరిస్తున్న విధానాలతో వేణుగోపాల్ తీవ్ర అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. విప్లవోద్యమాన్ని విజయవంతం చేయాలంటే ప్రజల్లోకి బహిరంగంగా వెళ్లడమే సరైన మార్గమని ఆయన భావించినట్లు సమాచారం. ఇదే విషయంపై పార్టీకి ఆయన రాసిన ఓ లేఖ తీవ్ర కలకలం రేపింది. కొన్ని రోజుల క్రితం, దివంగత మావోయిస్టు నేత, తన సోదరుడైన మల్లోజుల కోటేశ్వరరావు (కిషన్‌జీ) పేరుతో రాసిన మరో లేఖలో కూడా ఆయన తన అసంతృప్తిని వెళ్లగక్కినట్లు తెలిసింది.ఈ నేపథ్యంలోనే తాను పార్టీ నుంచి శాశ్వతంగా వైదొలగుతున్నట్లు వేణుగోపాల్ ప్రకటించారు. కొన్ని అనివార్య కారణాల వల్ల పార్టీలో ఇకపై కొనసాగలేనని స్పష్టం చేస్తూ ఆయన మావోయిస్టు పార్టీని వీడారు. ఈ ప్రకటన చేసిన కొన్ని రోజులకే, తన అనుచరులతో కలిసి గడ్చిరోలి పోలీసుల ఎదుట ఆయన లొంగిపోవడం గమనార్హం. ఆయన లొంగుబాటుకు దారితీసిన కచ్చితమైన కారణాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

## మాగంటి సునీతకు బిఫామ్ అందించిన కెసిఆర్

(మొదటి పేజి తరువాయి)

అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్, ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్, మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే నలమోతు భాస్కర్ రావు తదితరలు ఉన్నారు. మాగంటి గోపీనాథ్ అకాల మరణంతో జూబ్లీహిల్స్‌లో ఉపఎన్నిక జరుగుతున్నది. ఈ సందర్భంగా కెసిఆర్ వారిని ఆశీర్వదించారు.



# విశాఖకు గూగుల్ డేటా సెంటర్



సాంకేతికను అందిపుచ్చుకోవడంలో ఏపీ ముందుంటుంది. 2047 నాటికి వికసిత్ భారత్ మనందరి లక్ష్యం. హార్డ్ వర్క్ కాదు.. స్మార్ట్ వర్క్ నినాదం తీసుకొచ్చాం. ఐదేళ్లలో గూగుల్ 15 బిలియన్ డాలర్లు ఖర్చు పెడతామనడం సంతోషదాయకం.

విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటులో ప్రధాని మోదీ కీలకంగా వ్యవహరించారు. ప్రధానితో పాటు కేంద్రమంత్రులు అశ్విని వైష్ణవ్, నిర్మలా సీతారామన్‌కు ధన్యవాదాలు తెలిపారు. గూగుల్ డేటా సెంటర్‌ను విశాఖకు తీసుకురావడంలో లోకేశ్ ప్రధాన పాత్ర పోషించారు. హైదరాబాద్‌లో హైటెక్ సిటీ నిర్మాణం, ఐటీ రంగాన్ని ప్రోత్సహించా. ఐటీతో చాలా కాలంగా అనుసంధానమై ఉన్నా. రియల్‌టైమ్ డేటా, హిస్టారికల్ డేటా సాయంతో వేగంగా నిర్ణయాలు తీసుకునేందుకు అవకాశం కలుగుతుంది. ఇతర దేశాలతో పోలిస్తే టెక్నాలజీని అందిపుచ్చుకోవడంలో భారత్ ప్రత్యేకం. వన్ ఫ్యామిలీ-వన్ ఎంటర్‌ప్రెన్యూర్ ద్వారా రాష్ట్రంలో పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం అందిస్తాం. ప్రతి కుటుంబానికి ఏఐని దగ్గరచేసేలా ప్రయత్నిస్తాం అని చంద్రబాబు అన్నారు. ముఖ్యంగా ప్రధాని మోదీ మద్దతుతో ఇది సాధ్యం అయ్యిందన్నారు. తాను చూసిన ప్రధాన మంత్రులలో మోదీ ప్రత్యేకమన్నారు. విజినరీ, ఆలోచన తీరు, నిర్ణయాలు తీసుకోవడంలో ఆయనను ఎవరూ అందుకోలేరని కొనియాడారు. ప్రధాని సారథ్యంలో 2047 కంటే ముందుగానే భారత దేశం అభివృద్ధి చెందిన దేశంగా అవతరిస్తుందని స్పష్టం చేశారు. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మల సీతారామన్ , కేంద్ర ఐటీ మంత్రి అశ్విని వైష్ణవ్ సహకారం అందించారన్నారు. విశాఖపట్నానికి గూగుల్ రావడంతో విప్లవాత్మక మార్పులు వస్తాయని తెలిపారు. గూగుల్ డాటా సెంటర్‌కు అన్ని విధాల ఏపీ ప్రభుత్వం సహకరిస్తుందని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఐటీ రంగంలో అనేక మార్పులు వస్తాయని... పలు కంపెనీలు గూగుల్ బాటలో పయనించే అవకాశం ఉందన్నారు. నైతిక విలువలతో కూడిన ఏఐ టెక్నాలజీ అవసరమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. కొత్త ఆవిష్కరణలు అందిపుచ్చుకోవడంలో చంద్రబాబు ప్రభుత్వం ముందంజలో ఉందని కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. కేంద్రమంత్రి నిర్మలా సీతారామన్ మాట్లాడుతూ.. ప్రధాని మోదీ దూరదృష్టితో అనేక సంస్కరణలు వచ్చాయని చెప్పారు. కొత్త ఆవిష్కరణలను అందిపుచ్చుకోవడంలో చంద్రబాబు ప్రభుత్వం ముందుందన్నారు. అభివృద్ధి చెందిన దేశంగా భారత్‌ను 2047నాటికి సగర్వంగా నిలబెట్టాలన్న కల సాకారమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సాంకేతికత ప్రపంచాన్నే మార్చేస్తోందని మరో కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ అన్నారు. ఈ రంగంలో ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని చెప్పారు. నైపుణ్యం ఉన్న యువతకు మరిన్ని అవకాశాలు రాబోతున్నాయన్నారు.

----------

# వికసిత భారత్ లక్ష్యాలకు తార్కాణం

### సుందర్ పిచాయ్‌కు మోదీ అభినందనలు



విశాఖపట్నంలో 1 గిగావాట్ హైపర్ స్కేల్ డేటా సెంటర్ ఏర్పాటుపై ప్రధాని నరేంద్రమోదీ హర్షం వ్యక్తంచేశారు. ఈ సెంటర్‌కు సంబంధించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గూగుల్ మధ్య జరిగిన చారిత్రక ఒప్పందంపై మోదీతో ఆ సంస్థ సీఈఓ సుందర్ పిచాయ్ ఫోన్‌లో మాట్లాడారు. ఈ విషయాన్ని వెల్లడిస్తూ పిచాయ్ చేసిన పోస్ట్‌కు ప్రధాని బదులిచ్చారు. గిగా సెంటర్ ఏర్పాటు వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా ఉంది. ఈ ఏఐ హబ్ బలమైన శక్తిగా పనిచేస్తుంది. దీనిద్వారా ప్రజలందరికీ కృత్రిమ మేధ అందుబాటులోకి రానుంది. మన డిజిటల్ ఎకానమీకి మరింత ఊపునిస్తుంది. గ్లోబల్ టెక్నాలజీ లీడర్‌గా భారత స్థానం మరింత సుస్థిరమవుతుందని ప్రధాని మోదీ విశ్వాసం వ్యక్తంచేశారు. దీనికి ముందు పిచాయ్ స్పందిస్తూ.. విశాఖపట్నంలో గూగుల్ తొలి ఏఐ హబ్‌కు సంబంధించిన ప్రణాళికలను పంచు కునేందుకు ప్రధానితో మాట్లాడానని, ఈ ఏఐ హబ్ ఓ కీలక మైలురాయిగా నిలవనుందని అన్నారు. ఇదొక చిరస్మరణీయమైన రోజు. విశాఖలో దేశంలోనే అతిపెద్ద ఏఐ డేటా సెంటర్ క్యాంపస్ నిర్మాణం కోసం గూగుల్‌తో భాగస్వామ్యం కుదుర్చుకోవడం, ఏఐ విప్లవంలో భాగం కావడం గర్వంగా ఉంది. ఈ పెట్టుబడులు హెల్త్‌కేర్, వ్యవసాయం, లాజిస్టిక్స్, ఫైనాన్స్ వంటి రంగాల్లో వేగవంతమైన ఏఐ ఆధారిత పరిష్కారాల కోసం తగిన వ్యవస్థను సృష్టిస్తుంది. సంక్లిష్ట సవాళ్లను పరిష్కరించడంలో తగిన తోడ్పాటు లభిస్తుందని గౌతమ్ అదానీ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. దిల్లీ వేదికగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, గూగుల్ మధ్య మంగళవారం ఈ ఒప్పందం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఐటీ, కమ్యూనికేషన్ల శాఖల మంత్రి అశ్వినీ వైష్ణవ్, రాష్ట్ర మంత్రి నారా లోకేశ్, గూగుల్ క్లౌడ్ సీఈఓ థామస్ కురియన్ తదితరులు పాల్గొన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా గూగుల్ రానున్న ఐదేళ్లలో సుమారు 15 బిలియన్ డాలర్ల పెట్టుబడి పెట్టనుంది. భారత్‌లో ఈ కంపెనీకి ఇదే అతిపెద్ద పెట్టుబడి కావడం విశేషం.

# బానకచర్ల విషయంలో ఏపీ ప్రభుత్వాన్ని నిలువరించండి

**లేఖ రాసిన తెలంగాణ**

న్యూఢిల్లీ, **(రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 14)**

పోలవరం - బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందుకు వెళ్లకుండా నిలువరించాలని తెలంగాణ ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. ఈ మేరకు జల శక్తి కార్యదర్శికి రాష్ట్ర నీటి పారుదల శాఖ ముఖ్య కార్యదర్శి రాహుల్ బొజ్జా లేఖ రాశారు. బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు విషయంలో గతంలోనే ఫిర్యాదు చేసినట్లు ఆ లేఖలో ఆయన గుర్తు చేశారు. డీపీఆర్ తయారీ కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం టెండర్ నోటిఫికేషన్ జారీ చేసిందని ఆయన తెలిపారు. తెలంగాణ ప్రయోజనాలకు నష్టం కలిగించే విధంగా, నిబంధనలు మరియు విభజన చట్టానికి వ్యతిరేకంగా బనకచర్ల అనుసంధాన ప్రాజెక్టు చేపట్టకుండా చూడాలని కోరారు. ఈ విషయానికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఇదివరకే కేంద్ర జల సంఘం, పోలవరం ప్రాజెక్టు అథారిటీ, గోదావరి, కృష్ణా నది యాజమాన్య బోర్డులకు లేఖ రాసింది. తాజాగా కేంద్ర జలశక్తి శాఖ కార్యదర్శికి లేఖ రాశారు. పోలవరం - బనకచర్ల విషయంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందుకు వెళ్లకుండా నిలువరించాలని, టెండర్ ప్రక్రియ మరియు భూసేకరణ విషయంలో ముందుకు వెళ్లకుండా చూడాలని కోరారు.

# ప్రధాని మోదీ హయాంలో జీరో టెర్రరిజం పాలసీ

(మొదటి పేజి తరువాయి)

ఈ కార్యక్రమంలో అమిత్ షా కీలక ప్రకటన చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని అయోధ్యలో ఎన్ఎస్‌జీ కొత్త హబ్‌ను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే ముంబై, చెన్నై, కోల్‌కతా, హైదరాబాద్, అహ్మదాబాద్, జమ్మూలలో హబ్‌లు ఉండగా, అయోధ్యతో వాటి సంఖ్య ఏడుకు చేరుకుంటుందని వివరించారు. దీనివల్ల ఉగ్రవాద ముప్పును వేగంగా ఎదుర్కొనే సామర్థ్యం పెరుగుతుందని ఆయన అన్నారు.అక్షరధామ్ ఆలయంపై దాడి, 26/11 ముంబై దాడులు, పలు బందీల విముక్తి ఆపరేషన్ల వంటి క్లిష్టమైన సమయాల్లో ఎన్ఎస్‌జీ చూపిన ధైర్యసాహసాలను ఆయన గుర్తుచేశారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం 'జీరో టెర్రరిజం' విధానాన్ని అనుసరిస్తోందని అమిత్ షా స్పష్టం చేశారు. ఉగ్రవాదాన్ని అంతం చేసేందుకు 2019 నుంచి యూఏపీఏ, ఎన్ఐఏ చట్టాలకు సవరణలు, టెర్రర్ ఫండింగ్‌ను అరికట్టేందుకు ఈడీ, పీఎంఎల్ఏకు అధికారాలు, పీఎఫ్ఐపై నిషేధం వంటి అనేక చర్యలు తీసుకున్నామని తెలిపారు.

సర్జికల్ స్ట్రైక్స్, ఎయిర్ స్ట్రైక్స్, ఆర్టికల్ 370 రద్దు వంటి చర్యలతో ఉగ్రవాదుల వెన్ను విరిచామని ఆయన పేర్కొన్నారు. 'ఆపరేషన్ సిందూర్', 'ఆపరేషన్ మహాదేవ్' వంటి ప్రత్యేక ఆపరేషన్ల ద్వారా ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేశామని, ఉగ్రవాదులు ఎక్కడ దాక్కున్నా తప్పించుకోలేరని హెచ్చరించారు. ఈ పర్యటనలో భాగంగా, రూ. 141 కోట్ల వ్యయంతో 8 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్న ప్రత్యేక శిక్షణా కేంద్రానికి అమిత్ షా శంకుస్థాపన చేశారు. ఇది కమాండోలకు అత్యాధునిక శిక్షణ అందించనుందని తెలిపారు. అలాగే, 2019 నుంచి సీఏపీఎఫ్ సిబ్బంది 6.50 కోట్ల మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడ్డారని ఆయన కొనియాడారు.



రిపబ్లిక్

బుధవారం15 అక్టోబర్ 2025


## వాడాలలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్న శిలారెడ్డి భౌతికకాయానికి పూలమాలవేసి, నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి.రాజశేఖర్ రెడ్డి.





**పాములపాడు అక్టోబర్ 14 రిపబ్లిక్ న్యూస్:-** పాములపాడు మండలంలోని, వాడాల గ్రామంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్న శిలా రెడ్డి అనారోగ్యంతో మరణించడంతో ఆయన పార్థివ దేహానికి నందికొట్కూరు మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి, ప్రభుత్వ టెలికాం అడ్వైజరీ కమిటీ మెంబర్–కురువ.రమేష్, టిడిపి మండల సీనియర్ నాయకుడు కురువ.ఎల్లయ్య, తదితర నాయకులు పూలమాలలు వేసి, నివాళులర్పించడం జరిగింది.అనంతరం వారు కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ వాడాల గ్రామానికి చెందిన చిన్న శిలా రెడ్డి తెలుగుదేశం పార్టీలో మొదటి నుండి ఇప్పటిదాకా పనిచేసి పార్టీ అభివృద్ధికి కృషి చేయడం జరిగిందన్నారు. ఆయన మరణం తెలుగుదేశం పార్టీకి తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి అభిమానులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

## మహానంది లో ప్రముఖుల పూజలు



**మహానంది, అక్టోబర్14, (రిపబ్లిక్ న్యూస్ ):**మహానంది పుణ్యక్షేత్రం లో ప్రముఖులు పూజలు నిర్వహించారు. మంగళవారం వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు, ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కార్పోరేషన్ చైర్మన్ బుచ్చి రాంప్రసాద్, రాష్ట్ర కార్యదర్శి సుధీర్ లు మహానంది కి వచ్చారు. వీరికి ఆలయ ముఖమండపం వద్ద సూపర్డెంట్ శశిధర్ రెడ్డి,టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగ .మల్లయ్య లు స్వాగతం పలికారు. అనంతరం శ్రీకామేశ్వరీ దేవిసహిత మహానందీశ్వర స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఆనవాయితి ప్రకారం కళ్యాణ మండపంలో వేదపండితులురవిశంకర్ అవధాని, నాగేశ్వర శర్మ, హనుమంత రావు ల వేదాశీర్వచనం మధ్య కండువా కప్పి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

## పశువుల సంచారం పై చర్యలు తీసుకోవాలి :ఎస్ డి పి ఐ



**మహానంది, అక్టోబర్14,( రిపబ్లిక్ న్యూస్):.** మహానంది పోలీస్ స్టేషన్ పరిధిలో పశువుల సంచారం పై చర్యలు తీసుకోవాలని ఎస్ డి పి ఐ ఆధ్వర్యంలో ఆర్జి సమర్పించినట్లు తెలిపారు. మంగళవారం పోలీస్ అధికారులను కలసి ఈసమస్యను వెంటనే పరిష్కరించాలని కోరినట్లు తెలిపారు. ఈసందర్బంగా ఎస్ డి పి ఐ ఉపాధ్యక్షులు అబ్దుల్ కలాం మాట్లాడుతూ ఈ సమస్య పై తక్షణ చర్యలు తీసుకోక పోతే రాబోయే రోజుల్లో ధర్నా నిర్వహిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో నంద్యాల జిల్లా కమిటీ సభ్యులు కరిముల్లా, శ్రీశైలం అసెంబ్లీ కమిటీ సభ్యులు రఫీ, అబ్దుల్, తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు వెండి సొమ్ము అప్పగింత



**మహానంది, అక్టోబర్14, (రిపబ్లిక్ న్యూస్).** స్వామివార్ల దర్శనానికి వచ్చి ఆలయ పరిసర ప్రాంతాల్లో జారవిడుచుకున్న వెండి వస్తువును భక్తులకు దేవస్థానం ఇన్స్పెక్టర్ నాగ మల్లయ్య అప్పగించారు. మంగళవారం కర్ణాటక రాష్ట్రం, హుబ్లీ కి చెందిన నేత్రావతి హిర్ మెట్ అనే మహిళ కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారి దర్శనార్థమై మహానంది క్షేత్రానికి వచ్చారు. ఈసందర్భంలో క్షేత్ర పరిధిలో దాదాపు పావు కిలో కలిగిన వెండి ఆభరణం కలిగిన పర్సు ను జారవిడుచుకున్నారు. గమనించిన టెంపుల్ ఇన్స్పెక్టర్ నాగ మల్లయ్య మైకు ద్వారా సమాచారం ప్రచారం చేశారు. విధుల్లో వున్న హోమ్ గార్డు శరత్ నాయక్ బాధితులను గుర్తించి వారినుండి నమూనాలు సేకరించి దేవస్థానం అధికారులకు సమాచారం అందించడంతో డోనేషన్ కౌంటర్ వద్ద భక్తులకు వెండి ఆభరణాన్ని అందజేశారు. ఈసందర్బంగా భక్తురాలు దేవస్థానం సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శిరీష, తదితరులు వున్నారు.

## క్రీడా రంగంలో మరోసారి ప్రతిభ చాటిన పాములపాడు ఆదర్శ పాఠశాల విద్యార్థులు

### పాములపాడు ఆదర్శ పాఠశాల విద్యార్థుల రాష్ట్రస్థాయి విజయం:-ప్రిన్సిపాల్ వి.నాగ రవీంద్ర

**పాములపాడు అక్టోబర్ 14 రిపబ్లిక్ న్యూస్:-** పాములపాడులోని, ఏపీ ఆదర్శ పాఠశాల విద్యార్థులు తమ ప్రతిభతో మరోసారి గర్వించదగిన విజయాన్ని సాధించారని ప్రిన్సిపాల్ వి.నాగ రవీంద్ర, ఫిజికల్ డైరెక్టర్ కె.సాయి కృష్ణ లు తెలిపారు.ఈ సందర్భంగా ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ వి.నాగ రవీంద్ర, ఫిజికల్ డైరెక్టర్ కే.సాయికృష్ణలు మాట్లాడుతూ ఇటీవల కర్నూలు పట్టణంలోని, అవుట్డోర్ స్టేడియంలో నిర్వహించిన అండర్%-%19 ఎస్.జి.ఎఫ్ సెలెక్షన్లలో పలు క్రీడల్లో విశేష ప్రతిభ కనబరిచి, రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు.సాఫ్ట్‌బాల్‌లో యం.జీవన్ కుమార్, క్రికెట్‌లో ఏ.జయంత్ ఆచారి, బాల్



బ్యాడ్మింటన్‌లో కె.ప్రణయ్, యం.సందీప్, పి.ప్రసన్న లక్ష్మి, త్రోబాల్‌లో యం.ఈశ్వర్, ఏ.అశోక్, క్యారమ్స్‌లో కె.సంతోష్, షటిల్‌లో కె.ప్రణయ్, యం.సందీప్, యస్.ఈశ్వర్ లుతమ కృషి, నిబద్ధతతో ఆదర్శంగా నిలిచారన్నారు.ఈ గర్వకారణమైన విజయంపై పాఠశాల ప్రిన్సిపాల్– వి.నాగరవీంద్ర, ఫిజికల్ డైరెక్టర్ కె.సాయి కృష్ణ లకు మరియు రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులకు హృదయపూర్వకంగా అభినందనలు తెలియజేశారు. విద్యార్థుల కృషి వెనుక ఉన్న ఆచార్యుల మార్గదర్శకత మరియు తల్లిదండ్రుల ప్రోత్సాహానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఈ విజయాలు ఆదర్శ పాఠశాల గర్వకారణమై, భవిష్యత్తులో మరిన్ని రాష్ట్ర, జాతీయ స్థాయి విజయాలకు పునాది వేస్తాయని ఆయన అన్నారు."క్రీడ అంటే కేవలం గేమ్ కాదు, అది మన కృషి, క్రమశిక్షణ, సంకల్పానికి ప్రతీక" అని ప్రిన్సిపాల్ వి.నాగ రవీంద్ర అన్నారు.

## పూటకో పార్టీ మార్చే మీరు రైతుల గురించి మాట్లాడటం హాస్యాస్పదం

### టిడిపి నాయకులు - మీ ఉనికిని కాపాడుకోవడం కోసమే ప్రభుత్వం పై విమర్శలు

**ఎమ్మిగనూరు, అక్టోబర్, 14,(రిపబ్లిక్ న్యూస్):** ప్రభుత్వం వచ్చి సంవత్సరం నరా అయింది. రైతులు ఈరోజు గుర్తుకు వచ్చారా మురహరి రెడ్డి గురురాఘవేంద్ర ప్రాజెక్టు గురించి తెలుసుకొని మాట్లాడండి వైసీపీ నాయకులారామీకు రైతుల గురించి కానీ నీళ్ల గురించి కానీ అవగాహనా లేదుఎర్రకోట చెన్నకేశవరెడ్డి కి ఇన్ చార్జ్ వస్తుందని భయంతో మీరు రైతుల మీద కపట ప్రేమ చూపిస్తున్నారు.రైతుల మీద నిజంగా ప్రేమ ఉంటే 15 సంవత్సరాలుగా రైతుల కోసం ఏం చేశారు బుట్ట ప్రతూల్ , మురహరి రెడ్డి చెప్పండి

బుట్ట ప్రతూల్ మీ ఇన్ చార్జ్ పోతుందని ఈరోజు మాట్లాడుతున్నారా ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత సంవత్సరం నరా కాలంలో రైతుల కోసం ఏం చేశారు చెప్పండి.మీరు వైయస్ జగన్ దృష్టిలో పడటం కోసం



మాపై విమర్శలు చేస్తున్నారు.నాగలదిన్నె గ్రామాన్ని దత్తత తీసుకొని ఏమి అభివృద్ధి చేశారు ప్రజలకు చెప్పండి రైతులను మోసం చేసేందుకు ప్రతి రైతుకు తాలూక మొత్తం ఉచితబోర్లు వేయిస్తామన్నారు వేయించారా –గర్ల్స్ హైస్కూల్లో స్కూలు మొత్తం టాప్ వేయిస్తామని తరువాత మాట మార్చి బాత్రూం కట్టిస్తాం. ఇంకుడు గుంతలు తీస్తామని పూటకో మాట మాట్లాడే వాళ్ళ వేము కాదండి మీరే లిక్కర్ గురించి మీరు మాట్లాడతారా లిక్కర్ స్కాం, గంజాయి ఎమ్మిగనూరు మొత్తం సరఫరా చేసిన బ్యాచ్ తో మీరు రాజకీయం నడుపుతున్నారు.

ప్రభుత్వ సంస్థలకు అప్పులు కట్టకుండా ఇక్కడకి వచ్చి అవి చేస్తాం ఇవి చేస్తాం అనిచెప్పడం క్యారెక్టనా గవర్నమెంట్ ఆస్తులను నెలమట్టం చేసి ఆరోజు కేశవరెడ్డిని పట్టుకొని కేసు మాఫీ చేసుకొని ఈరోజు ఇంకొక్క దగ్గరికి వెళ్లిన వారు కూడా మాట్లాడాతుంటే దయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్టుగా ఉంది.వైసీపీ నాయకులు వైస్ ఎంపీపీలు తెలుగుదేశంలో చేరారని అక్కస్సు తో విమర్శలు చేస్తున్నారు

## మహానందీశ్వరుని దర్శించుకున్న ఏపీ శాప్ చైర్మన్



**మహానంది, అక్టోబర్ 14,( రిపబ్లిక్ న్యూస్):** ప్రముఖ శైవ క్షేత్రమైన మహానందీశ్వర స్వామి సన్నిధిలో మంగళవారం రాత్రి ఏపీ షాప్ చైర్మన్ రవీంద్ర పూజల నిర్వహించుకున్నారు. ముందుగా వీరికి ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం శ్రీ మహానందీశ్వర, శ్రీ కామేశ్వరి అమ్మవారు కు కుంకుమార్చన ప్రత్యేక పూజలు నిర్వహించి అభిషేక మండపం నందు శేష వస్త్రాలతో సత్కరించి ప్రసాదాలను అందజేసిన టెంపుల్ ఇన్స్పెక్టర్ సుబ్బారెడ్డి. వీరితోపాటు ఈ కార్యక్రమంలో నంద్యాల మరియు స్థానిక టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## ప్రధాని పర్యటనతో ప్రజలకు లాభం లేదు – వ్యయం తప్ప

### సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 14)** ప్రధాని నరేంద్ర మోదీ పర్యటనతో కర్నూలు జిల్లాకు ఎటువంటి లాభం లేదని, ప్రజాధనం వృధా అవుతుందని కర్నూలు సిటీ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జిలాని భాష విమర్శించారు.జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ ఆయన చెప్పారు కర్నూలు వెనుకబడిన ప్రాంతం. అభివృద్ధి పనులకు వెచ్చించాల్సిన వందల కోట్లు పర్యటనకు ఖర్చు చేస్తున్నారు. జి.ఎస్.టి తగ్గింపుపై సంబరాలు చేసుకోవడం విడ్డూరం. ప్రత్యేక హోదా, ఉద్యోగ హామీలు అన్నీ మోసం అయ్యాయి," అన్నారు. ప్రజల సొమ్ము వృధా చేస్తూ పర్యటన పేరుతో ప్రచారం చేస్తున్నారు. ప్రజల ప్రశ్నించే హక్కు హరించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధం, అని ఆయన మండిపడ్డారు. యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మహేంద్ర నాయుడు మాట్లాడుతూ మోడి ఇచ్చిన ఉద్యోగ హామీలు అమలుకాలేదు. ప్రత్యేక హోదా విషయంలో చంద్రబాబు ప్రజలను మోసం చేశారు. కర్నూలు జిల్లాలో ప్రాజెక్టులు పూర్తి కాక వలస పరిస్థితి ఏర్పడింది, అన్నారు.ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయని మోడీకి వ్యతిరేకంగా 'మోడీ గో బ్యాక్' నినాదాలుకొనసాగిస్తాం,అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ. లాజరస్, ఆర్. ప్రతాప్, రాజేశ్వరి, బస్తిపాడు దస్తగిరి తదితరులు.పాల్గొన్నరు

## గార్లదిన్నె నాడు నేడు పనుల్లో అవకతవకులు

### -ఏఈ లక్ష్మన్న పై విచారణ జరిపి సస్పెండ్ చేయాలి

### -గార్లదిన్నె గ్రామస్తులు, తల్లిదండ్రులు డిమాండ్

**ఎమ్మిగనూరు, అక్టోబర్, 14,(రిపబ్లిక్ న్యూస్):**



గతంలో పెసలదిన్నె పంచాయతీ పరిధిలో ఉన్న గార్లదిన్నె లో నాడు నేడు పనులు అవకతవకలు చేసినటువంటి ఏఈ అసిస్టెంట్ ఇంజనీర్ లక్ష్మన్న ను సస్పెండ్ చేయాలని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు మండలం గార్లదిన్నె గ్రామంలో గత రెండు సంవత్సరాల నుండి పర్మినెంట్ హెచ్ఎం లేకపోయేసరికి ఏఈ లక్ష్మన్న అణువుగా చేసుకుని పనుల్లో చేపిస్తున్నానంటూ అరకొర పనులు చేయించి అవినీతికి పాల్పడుతున్నారని ఆరోపించారు అదేవిధంగా పాఠశాలలో దాతలు ఇచ్చినటువంటి ఫ్యాన్లు మిగతా మిగతా సామాగ్రిని మాయం చేశారని బాత్రూములకు వంటగదికి ఎలాంటి డోర్లు ఫిట్ చేయకుండా ఎలాంటి టైల్స్ అతికించకుండా తాను ఇష్టానుసారంగా వ్యవహరించి ఇష్టానుసారంగా బిల్లులు చేసుకొని స్వాహా చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఇవే కాకుండా గతంలో గ్రామస్తులైన మేము అసిస్టెంట్ ఇంజనీరింగ్ లక్ష్మన్నను నిలదీయగా డబ్బులు అకౌంట్ లో ఉన్నాయి పాఠశాల పనులు పూర్తి చేస్తానని కల్లబొల్లి మాటలు చెప్పి ఉన్నిందంతా దోచుకొని కులమాల గ్రామానికి ట్రాన్స్ఫర్ కావడం జరిగింది దీనిపైన మేము ఆయనకి ఫోన్ చేస్తే ఫోన్ లిఫ్ట్ చేయకుండా ఆయన వ్యవహరించడం జరుగుతుందని ఇవే కాకుండా కొత్తగా వచ్చినటువంటి ఏఈ ను అడగగా ఆయన నాకు ఎలాంటి సంబంధం లేదని ఆయన చేతులు ఎత్తేయడం జరిగింది ఇకనైనా పై అధికారులు దీనిపైన స్పందించి గార్లదిన్నె నాడు నేడు పనుల పైన విచారణ జరిపి ప్రస్తుతం కులమాలలో పనిచేస్తున్న ఏఈ లక్ష్మన్న సస్పెండ్ చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు లేనిపక్షంలో మా పాఠశాల కోసం ఉద్యమానికైనా వెనుకాడబోమని గ్రామస్తులు హెచ్చరించారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఏలీషు పౌలు తిమ్మ గురుడు చిన్న రాముడు సురేష్ ఆనంద్ తదితర గ్రామస్తులు పాల్గొన్నారు

## ప్రధాని మోది రాష్ట్రానికి అనేక వరాలు ఇచ్చారు

### -డాక్టర్ ఎమ్మెల్యే జయ నాగేశ్వరరెడ్డి

**ఎమ్మిగనూరు, అక్టోబర్, 14,(రిపబ్లిక్ న్యూస్):**



మాజీ ముఖ్యమంత్రి జగన్ రాజధాని అమరావతిని రాజకీయం చేసి ప్రజలను, రైతులను మోసం చేశారని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో అమరావతి పనులు శరవేగంగా జరుగుతోందని తెలిపారు. అధికార వికేంద్రీకరణ ద్వారా రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయడం తమ ప్రభుత్వ విధానమన్నారు. పారిశ్రామిక నోడ్ల ద్వారా లక్షల కోట్ల పెట్టుబడులు తరలివచ్చాయని తెలిపారు. ప్రధాని మోదీ రాష్ట్రానికి ఇప్పటికే అనేక వరాలిచ్చారని, రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు సంసిద్ధంగా ఉన్నారని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.

## ప్రధాని నరేంద్ర మోదీ బహిరంగ సభ కు రెండు తాత్కాలిక ఆసుపత్రులు సిద్ధం



**కర్నూలు ప్రతినిధి ( రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 14)** ప్రధాని నరేంద్ర మోదీ కర్నూలు పర్యటనను దృష్టిలో ఉంచుకుని రాగమయూరి వద్ద రెండు తాత్కాలిక ఆసుపత్రులు ఏర్పాటు చేసినట్లు ఆసుపత్రి అడిషనల్ డి.ఎం.ఇ మరియు సూపరింటెండెంట్ డా. కె. వెంకటేశ్వర్లు తెలిపారు.వారు మాట్లాడుతూ ప్రముఖుల కోసం 10 పడకల ఆసుపత్రి, సాధారణ ప్రజల కోసం 20 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేశామని చెప్పారు. అత్యవసర వైద్య సేవల కోసం 104 మరియు 108 అంబులెన్సులు 15 పార్కింగ్ ప్రదేశాల్లో సిద్ధంగా ఉంచినట్లు పేర్కొన్నారు. వైద్యులు మరియు వైద్య సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండి సేవలు అందిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సీఎస్ఆర్ఎంఓ డా. వెంకటరమణ, డిసిహెచ్ఎస్ డా. జఫ్రుల్లా, అసోసియేట్ ప్రొఫెసర్ డా. శివబాల మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# గుత్తి శ్రీ సాయి డిగ్రీ కళాశాల లో జీఎస్టీ పై వ్యాసరచన పోటీలు

### ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు





**గుత్తి అక్టోబర్ 14(రిపబ్లిక్ న్యూస్ )**అనంతపురం జిల్లా గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ సాయి డిగ్రీ కళాశాల నందు శ్రీ సాయి క్యాంపస్ సీఈఓ శ్రీరాములు , శ్రీ సాయి డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ వెంకటేశ్వర్లు రెడ్డి, పి ఆర్ ఆర్ ఎంబీఏ కళాశాల డాక్టర్ ప్రసన్నకుమార్ గార్ల ఆధ్వర్యంలో జీఎస్టీ పై కళాశాల నందు వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగినది. ఈ వ్యాసరచన పోటీలలో 200 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగినది. అనంతరం వ్యాస రచన పోటీలలో ప్రతిభ కనబరిచిన 9 మంది విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు మరియు సర్టిఫికెట్ ఇవ్వడం జరిగినది. అదేవిధంగా ఈ జీఎస్టీ వ్యాసరచన పోటీలో పాల్గొన్నటువంటి విద్యార్థులకు కూడా సర్టిఫికెట్లు అందించడం జరిగినది. ఈ సందర్భంగా వక్తలు స్వరూప, వినోద్ మాట్లాడుతూ ప్రభుత్వం జీఎస్టీ తగ్గించడం వల్ల కలిగే లాభాల గురించి అవగాహన కల్పించడం జరిగినది. ఈ కార్యక్రమంలో శ్రీ సాయి డిగ్రీ కళాశాల అధ్యాపక బృందం రంగస్వామి రెడ్డి, మస్తాన్ వలి , పి ఈ టి రవికుమార్, యాగంటీశ్వరుడు, రామాంజనేయులు, చంద్రశేఖర్, సుధాకర్ రెడ్డి , నాగ విశాల, ఆఫ్రిన్ తాజ్, రేష్మ, షాను, కౌసర్, సావిత్రి, సంధ్య, తదితరులు పాల్గొనడం జరిగినది.

## ప్రధాని పర్యటనపై కమాండ్ కంట్రోల్ లో మంత్రుల సమీక్ష

**ఓర్వకల్లు ప్రతినిధి, అక్టోబర్ 14, (రిపబ్లిక్ న్యూస్)**



ఓర్వకల్లు మండలం నన్నూరు టోల్ గేట్ దగ్గర రాగమయూరి గ్రీన్ హిల్స్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ప్రధాని మోడీ పర్యటన ఏర్పాట్లపై మంగళవారం రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి, ఆర్అండ్బీ శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. సభకు వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకూడదనే ఉద్దేశంతో బస్సుల ఏర్పాట్లు, రూట్ మ్యాప్, పార్కింగ్ వంటి అంశాలపై చర్చించారు. ట్రాఫిక్ సమస్యలు లేకుండా, సభా వేదికకు ముందుగానే బస్సుల్లో ప్రజలు చేరుకునేలా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదని చెప్పారు

## మహిళ కనబడటం లేదు



**ఓర్వకల్ ప్రతినిధి, అక్టోబర్ 14, (రిపబ్లిక్ న్యూస్)**

ఈనెల 10వతేదీ నాడు ఓర్వకల్ మండలం హుస్సేనాపురం గ్రామానికి చెందిన గని తిమ్మక్క, వయసు 70 సం!!లు, భర్త లేట్ గని బాలయ్య అను మహిళా ఇంట్లో ఎవరికి చెప్పకుండా వెళ్ళిపోయినది అని, గతము లో కూడా ఒక సారి మతి స్థిమితం సరిగా లేక వెళ్ళిపోయి మరళా తిరిగి వచ్చినది అని, కానీ ప్రస్తుతము ఆమె దొరకడం లేదు అని సదరు మహిళ కోడలు అయిన గని పద్మావతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడము అయినది. ఎవరికైన సదరు గని తిమ్మక్క యొక్క ఆచూకీ తెలిసిన యెడల ఓర్వకల్లు %మా×%-9121101067 కి తెలియపరచవలసినది గా విజ్ఞప్తి. మంగళవారం నాడు ఓర్వకల్ ఎస్సై సునీల్ కుమార్ తెలపడం జరిగింది

# శిథిలావస్థకు చేరుకున్న రాజీవ్ గృహకల్ప ఇండ్లను,సందర్శించిన,సిపిఐ నాయకులు.





**ఓర్వకల్లుప్రతినిధి, అక్టోబర్ 14, (రిపబ్లిక్ న్యూస్)**

మంగళవారం కర్నూలు నగరంలో మున్సిపల్ కార్పొరేషన్ 36వ వార్డుల లో రాజీవ్ గృహకల్ప (దాల్ మిల్లు దగ్గర) ఉన్న రాజీవ్ గృహకల్ప ఇండ్లను సందర్శించిన భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) నగర కార్యదర్శి పిరామకృష్ణారెడ్డి నగర సహాయ కార్యదర్శి దంభోళంశ్రీనివాసరావు పరిశీలించడం జరిగింది,

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజీవ్ గృహకల్ప 36 వవార్డు నుండి డిప్యూటీ మేయర్ ప్రాతినిధ్యం వహిస్తున్నరు డిప్యూటీ మేయర్ నిఎన్నుకున్న ఈ కాలనీ ప్రజల సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదు సుమారు 1500కుటుంబాలు ఉన్నాయి కొందరు మొదటి నుంచి ఇక్కడే జీవిస్తున్నారు మరికొన్ని కుటుంబాలు బాడుగలకు ఉంటూ జీవిస్తున్నారు ఇక్కడనే ఓటు హక్కు ఇక్కడనే రేషన్ కార్డు అన్ని ఉన్నాయి కానీ వీరి జీవిస్తున్న గృహాలు మాత్రం శిథిలావస్థకు చేరి ఎప్పుడు ఎక్కడ ఏమి జరుగుతుందో తెలియని పరిస్థితి ఆందోళన చెందుతున్నారు, అందులో కొన్నిఅపార్ట్మెంట్లకు వాటర్ ట్యాంకులు లేవు కొన్నిటికి

ఉన్నా పగిలిపోవడం లీకు కావడం పైపులు సరిగలేక పోవడం అని ఈ అపార్ట్మెంట్లో ఇన్నర్ పైపు లైన్ చేసినందుకు లీకులు అవుతున్నాయి కారణం నిర్మాణ సమయంలోనాణ్యత సరిగా లేకపోవడం జరిగిందనికొన్ని గృహాలకు మురుగునీరు పైపులు మరికొన్ని దాన్లకు లెట్రిన్ పైపులు పగిలిపోవడం సరిగా లేక కొన్ని చోట్ల గుంతలు గా మారి అక్కడ మురుగునీరు చెత్త చెదారం పేరుకొని పోయి దుర్వాసన వెదజల్లుతుంది కొన్ని చోట్ల అయితే రోడ్డు పక్కనే చెత్తంతా చెదారం పేరుకుపోయింది ఇక్కడ ఈగలు దోమలు చేరి ఇక్కడ నివసిస్తున్న ప్రజలకు డెంగు మలేరియా రావడానికి కారణం అవుతుంది అని ఇక్కడ పారిశుద్ధ్యం పడకేసిందని దని పట్టించుకునే నాధుడు లేదని కొన్నిచోట్ల గోడలు పగిలిపోవడం కొన్నిచోట్ల పెద్దపెద్ద క్రాకులు రావడం కొన్నిచోట్ల సిమెంటు పెక్కులుగా ఊడిపోయి కడ్డీలు కూడా బయటపడ్డాయి ఎప్పుడు ఏమి జరుగుతుందో అర్థం కాని పరిస్థితి ఇక్కడ నివసిస్తున్నారని ప్రజలది అందులో భాగంగానే ఇక్కడ సుమారు 3000 మందికి పైనే జీవనం సాగిస్తున్నారు,వీరికి కరెంటు నీటి వసతి (మోటర్ల ద్వారా) ప్రభుత్వం వారు ఏర్పాటు చేశారు ఆసందర్భంగా అక్కడ 28 బ్లాకులు ఒక్కొక్క బ్లాక్లో సుమారు 40 కుటుంబాలు ఉన్న వీరికి సుమారు 10 నుండి 14 ట్రాన్స్ఫారాలు ఏర్పాటు చేశారు ఈ ట్రాన్స్ఫర్ దగ్గర ప్రహరీ కూడా లేదు మరియు కొన్ని ట్రాన్స్ఫర్ దగ్గర సంబంధించిన వయర్లు కిందికి ఉండడం జరిగిందని ఈ ట్రాన్స్ఫారం దగ్గర కరెంటు వైర్లు పెద్దవిగా ఉండడము అలాగే అక్కడ కరెంటు ఎక్కువ తక్కువ రావడం జరుగుతూ ఉంటుంది, అక్కడ ప్రహరి గోడ కూడా లేదు మరియు ఆ ట్రాన్స్ఫారం చుట్టూ పిచ్చి మొక్కలు మొలసి కొన్ని ట్రాన్స్ఫారం లకు అలుకపోయి ఉన్నాయి మరికొన్ని ట్రాన్స్ఫర్ దగ్గర వర్షం వచ్చినప్పుడు బురదగా ఉంటుంది ఆ సందర్భంలో కరెంటు ట్రాన్స్ఫారం దగ్గరికి పిల్లలు పెద్దలు తెలిసో తెలియకో పోయినప్పుడు అపాయం జరగడానికి చాలా అవకాశాలు ఉన్నాయిఅని ట్రాన్స్ఫారం వయర్లు తీగలు కిందికి ఉండటం ప్రహరీ గోడ లేకపోవడం మరి కొన్ని ట్రాన్స్ఫర్ దగ్గర గుంతలు ఉన్నాయి ఏ ట్రాన్స్ఫర్ దగ్గర కూడా ప్రహరి గోడ గాని లేదు మరియు కరెంటు పోయినప్పుడు వయ్యర్లు కాలిపోయినప్పుడు లేదా మీటర్ల సమస్య వచ్చినప్పుడుమరియు వర్షం బాగా వచ్చినప్పుడు లోడు ఎక్కువ తక్కువ అయినప్పుడు కరెంటు ట్రాన్స్ఫర్ దగ్గర మంటలు రావడం కూడా జరుగుతుంది, అప్పుడు సిబ్బంది కూడా ఇబ్బందులకు గురవుతారు అని ఇక్కడ నివసించే ప్రజలకు కరెంటు ట్రాన్స్ఫారాల దగ్గర అపాయం జరగకుండా రక్షణ వలయం నిర్మించాలని

పిచ్చి మొక్కలు తొలగించాలని శిథిలావస్థకు చేరుకున్న గృహాలను సరిచేయాలని నివాసయోగ్యంగా ఉండేవిధంగా చూడాలని లేనిపక్షంలో భారత కమ్యూనిస్టు పార్టీ నగర సమితి ఆధ్వర్యంలో కాలనీవాసులను కలుపుకొని ఆందోళన చేపడతామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు

ఈ కార్యక్రమంలో రాజీవ్ గృహకల్ప శాఖ కార్యదర్శి రామాంజనేయులు కాలనీవాసులు చంద్ర,రాముడు ఖలీల్ హుస్సేన్ పీరా విజయ్ మబ్బులు భాష సూరి %జ% షాకీర్ మొదలగు వారు పాల్గొన్నారు

## వైఎస్ఆర్సిపి నాయకులు అసత్య ఆరోపణలు మానుకోవాలి

**ఓర్వకల్లు ప్రతినిధి, అక్టోబర్ 14, (రిపబ్లిక్ న్యూస్)**




మంగళవారం కర్నూలు జిల్లా న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన టిడిపి న్యాయవాదుల సమావేశానికి ముఖ్యఅతిథిగా న్యాయవాద విభాగం టిడిపి లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి %ఆ% ఏపీ ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్-జి.నాగముని పాల్గొనడం జరిగింది ,సందర్భంగా టిడిపి లీగల్ సెల్ ఘరాష్ట్ర కార్యదర్శి %ఆ% ఉమ్మడి కర్నూలు జిల్లా మాజీ పబ్లిక్ ప్రాసిక్యూటర్ %ఆ% ఏపీ ఈడబ్ల్యుఐడీసీ డైరెక్టర్-జి.నాగముని, కర్నూలు జిల్లా న్యాయవాదుల సంఘం నాయకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, అలాగే యువ నాయకుడు %ఆ% విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు కర్నూలులో రికార్డ్ డాన్స్ ఏర్పాటు చేస్తామని, ఆ విధంగానే యువగళం పాదయాత్రలో ఎన్నికల హామీలు ఇవ్వడం జరిగిందని, ఆ విధంగానే మంగళవారం వైసిపి న్యాయవాదులు మరికొందరు కూటమి ప్రభుత్వంపై, తెలుగుదేశం పార్టీపై అసత్య ఆరోపణలు చేస్తూ కోర్టులను , విధులను బహిష్కరిస్తున్నారని అసత్య ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. ఇది మంచి పద్ధతి కాదని మేము హెచ్చరిస్తున్నాం, ఇటువంటివి మానుకోవాలని సూచించారు. మేము హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తామని మా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువ నాయకుడు నారా లోకేష్ బాబు అదేవిధంగా ఉమ్మడి కర్నూలు జిల్లా ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, రాష్ట్ర మంత్రులు తెలుగుదేశం పార్టీ నాయకులు అందరూ కూడా రాయలసీమలో హైకోర్టు బెంచి పెట్టడానికి రాయలసీమలోని నాలుగు జిల్లాల ప్రజాప్రతినిధులు అందరూ సంతృప్తిగా ఉన్నారన్నారు. కావున ఆదిశగా కర్నూలులో హైకోర్టు బెంచి ఏర్పాటు చేస్తున్నామని మేము తెలుగుదేశం పార్టీ న్యాయవాదులుగా తెలియజేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి న్యాయవిభాగం బడే సాబ్, యనమల రామకృష్ణుడు, మధు, శంకర్ సింగ్, వెంకటేష్, ధనారెడ్డి, మరికొంతమంది నాయకులు, న్యాయవాదులు పాల్గొనడం జరిగింది.

# పెండింగ్ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయండి

### ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ

**అనంతపురం రాప్తాడు, అక్టోబర్ 14,(రిపబ్లిక్ న్యూస్):**



వచ్చే డిసెంబర్ లోగా పెండింగ్ పనులన్నీ పూర్తి చేయాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ పంచాయతీ రాజ్ శాఖ అధికారుల్ని ఆదేశించారు. రాప్తాడు నియోజకవర్గంలో పంచాయతీ రాజ్ ఈఈలు, డిఈలు, ఏఈలతో ఆమె అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. నియోజకవర్గంలో ప్రస్తుతం జరుగుతున్న బీటీ రోడ్లు, సీసీ రోడ్లు, విలేజ్ హెల్త్ క్లినిక్ లు, గ్రామ సచివాలయాల నిర్మాణాల గురించి చర్చించారు. వరల్డ్ బ్యాంక్, నాబార్డ్, ఎన్ఆర్ఈజీఎస్, 15వ ఫైనాన్స్ కమిషన్ నిధులతో ప్రస్తుతం పనులు జరుగుతుండగా వాటి పురోగతి గురించి ఆరా తీశారు. పీఆర్ విభాగం పరిధిలో రూ.11 కోట్లతో 22బీటీ రోడ్లు నిర్మిస్తుండగా వీటిలో 6కోట్ల రూపాయల పనులు పూర్తయ్యాయి. మిగిలిన వాటిని ఎప్పటిలోగా పూర్తి చేశారని ఆరా తీశారు. అలాగే రూ. 22.80 కోట్ల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణాలు చేపట్టగా ఇందులో దాదాపు 98శాతం వరకు పూర్తయ్యాయని అధికారులు చెప్పారు. ఈవికాక కొత్తగా రూ.3.19 కోట్లతో సీసీ రోడ్లకు నిధులు మంజూరు కాగా ఈ పనులను త్వరగా ప్రారంభించి పూర్తి చేయాలని ఆదేశించారు. వాటితో పాటు మిగిలిన వాటిని కూడా త్వరలోనే పూర్తి చేస్తామన్నారు. గత ప్రభుత్వంలో అసంపూర్తిగా వదిలేసిన విలేజ్ హెల్త్ క్లినిక్ ల గురించి ఎమ్మెల్యే సునీతమ్మ ఆరా తీశారు. మొత్తం 18పెండింగ్ లో ఉన్నాయని చెప్పగా వాటిని త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. వీటితో పాటు ప్రధానమంత్రి ఆయుష్మాన్ భవ కింద 5 విలేజ్ హెల్త్ క్లినిక్ లు నిర్మాణం చేపట్టినట్టు తెలిపారు. ఒక్కొక్క క్లినిక్ రూ. 42 లక్షలతో నిర్మిస్తున్నట్టు వివరించారు. 15వ ఫైనాన్స్ కింద అనంతపురం రూరల్, రాప్తాడు, ఆత్మకూరు పరిధిలో 7, శ్రీసత్యసాయి జిల్లాలో 2 క్లినిక్ లను రూ.36 లక్షలతో నిర్మిస్తున్నట్టు తెలిపారు. నియోజకవర్గంలోని వేపకుంట, కోనాపురం, నరసంపల్లి గ్రామాల్లో మూడు కొత్త సచివాలయాలు ఒక్కొక్కటి రూ. 32 లక్షలతో నిర్మిస్తున్నట్టు తెలిపారు. వీటిని త్వరిత గతిన పూర్తి చేయాలని ఎమ్మెల్యే సునీత ఆదేశించారు. ఇక నాబార్డ్ నిధులతో అమిదాలకుంట రోడ్డు రూ.2 కోట్ల 35 లక్షలతో 6 కిలోమీటర్లు మేర చేపట్టినట్టు తెలిపారు. కామారుపల్లి రోడ్డు 1.9కిలోమీటర్లు రూ.80 లక్షలతో నిర్మిస్తున్నట్టు వివరించారు. ఈ పనులు ప్రస్తుతం ఏ దశలో ఉన్నాయి ఎప్పటిలోగా పూర్తి చేస్తారని ఆరా తీశారు. వచ్చే డిసెంబర్ నాటికి ఎక్కడా పనులు పెండింగ్ లో ఉండకూదని ఎమ్మెల్యే సునీతమ్మ అధికారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చారు. ఈ నిర్మాణాలు పూర్తి అయితే గ్రామీణ ప్రాంతంలో విలేజ్ హెల్త్ క్లినిక్ లు పెద్ద ఎత్తున అందుబాటులోకి వస్తాయని ఆమె అన్నారు.



## రాష్ట్రస్థాయిలో జిల్లా విద్యార్థులు ప్రతిభ

**శ్రీ సత్యసాయి , అక్టోబర్ 14,(రిపబ్లిక్ న్యూస్):**

ధర్మవరం నియోజకవర్గం బత్తలపల్లి మండలంలోని జాన్సన్ పబ్లికేషన్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన టాలెంట్ ఉత్సవ్ %-% 2025 లో భాగంగా రాష్ట్రస్థాయి ప్రతిభా ఫైనల్ పోటీలు అక్టోబర్ 12న హైదరాబాద్‌లో ఘనంగా జరిగాయి. ఈ పోటీల్లో బత్తలపల్లి మండలంలోని శ్రీ జ్యోతి హైస్కూల్ విద్యార్థులు తమ ప్రతిభతో మెరిసారు. విద్యార్థి ఎం. ధరణి, బాలికలను రక్షించడం (సేవ్ గర్ల్ చిల్డ్ ), విద్యార్థి చరణ్ ,చిన్న పిల్లలను రక్షించడం(సేవ్ బాయ్ చిల్డ్ ) అనే అంశాలపై ఆంగ్లంలో చేసిన ప్రేరణాత్మక ప్రసంగాలతో విజేతలుగా నిలిచి, రాష్ట్రవ్యాప్తంగా ప్రశంసలు అందుకున్నారు. ఈ విజేతలకు భారతదేశ మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు స్వయంగా మెడల్ ప్రదానం చేసి అభినందించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆదేశాల మేరకు, ఆయన నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు మంగళవారం బత్తలపల్లి మండలంలోని శ్రీ జ్యోతి హైస్కూల్‌ను సందర్శించి, విజేతలైన విద్యార్థులు ఎం. ధరణి, చరణ్, వారి తల్లిదండ్రులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభను గుర్తించి రాష్ట్రస్థాయికి తీసుకెళ్లిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, పాఠశాల యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. ఇలాంటి ప్రతిభావంతులైన విద్యార్థులకు ఎల్లప్పుడూ మంత్రి సత్యకుమార్ యాదవ్ నుండి అవసరమైన ప్రోత్సాహం, సహకారం లభిస్తూనే ఉంటుందన్నారు. విద్యారంగ అభివృద్ధి ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ప్రాధాన్యతలో ఒక ముఖ్య అంశమని తెలియజేశారు. అనంతరం హరీష్ బాబు బత్తలపల్లి మండలం కేంద్రంలోని ఎం.జె.పి పాఠశాలను కూడా సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి, పాఠశాలలో ఉన్న సౌకర్యాలపై, ఎదురవుతున్న సమస్యలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో కూర్చుని మధ్యాహ్నం సహపంక్తి భోజనం చేశారు. ఆ తరువాత వారిని ఆత్మీయంగా ఉత్సాహపరిచారు. ప్రతి విద్యార్థి మన భవిష్యత్తు వారికి అందుబాటులో ఉన్న వసతులు మరింత మెరుగుపడేలా చర్యలు తీసుకుంటామని హరీష్ బాబు హామీ ఇచ్చారు.


# పల్లె నివాసానికి మంత్రి పీకే శ్రీమతి రాక

**అనంతపురం ప్రతినిధి,**
**అక్టోబర్ 14, (రిపబ్లిక్ న్యూస్):**



కేరళ రాష్ట్ర మాజీ మంత్రి అఖిల భారత ప్రజాస్వామ్య మహిళా సంఘం జాతీయ అధ్యక్షులు పి కే శ్రీమతి అనంతపురంలోని పల్లె నివాసానికి వచ్చారు. మంత్రి పికె శ్రీమతి తో పాటు ఐద్వా జాతీయ ప్రధాన కార్యదర్శి ఎంఎం మరియం ధవాలే పాల్గొన్నారు. పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ,మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, పీవీ కేకే ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ పల్లె వెంకట కృష్ణ కిషోర్ రెడ్డి , కేరళ మాజీ డీజీపీ శంకర్ రెడ్డి వారికి ఘనస్వాగతం పలికారు. ప్రజా సమస్యలపై పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి అసెంబ్లీలో అద్భుతంగా మాట్లాడాలని యువ మహిళా ఎమ్మెల్యేను కేరళ మాజీ మంత్రి శ్రీమతి, ఐద్వా కార్యదర్శి మరియం దవాలే లు ప్రత్యేకంగా అభినందించారు. నియోజకవర్గ ప్రజల సమస్యలపైనే కాకుండా మహిళల అభ్యున్నతికి మహిళా ఎమ్మెల్యేగా తమ వంతు పాత్ర పోషిస్తూ అసెంబ్లీ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి మహిళాభ్యున్నతికి కృషి చేయాలని వారు ప్రత్యేకంగా కోరారు. పల్లె నివాసానికి విచ్చేసిన కేరళ మాజీ ఆరోగ్య శాఖ మంత్రి పి.కె శ్రీమతి, ఐద్వా జాతీయ ప్రధాన కార్యదర్శి ఎంఎం మరియం ధవాలే ను పల్లె కుటుంబ సభ్యులు శాలువతో సన్మానించి సత్కరించారు.

## ప్రభుత్వ విప్ ఛాంబర్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య





**ఎన్టీఆర్ జిల్లా నందిగామ అక్టోబర్ 14 (రిపబ్లిక్ న్యూస్)** వెలగపూడిలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్‌గా ఇటీవలే నియమితులైన నందిగామ నియోజకవర్గ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మంగళవారం నాడు వెలగపూడి సచివాలయా న్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆమెకు కేటాయించిన ప్రభుత్వ విప్ ఛాంబర్‌ను పరిశీలించారు. విప్ ఛాంబర్‌లో ఏర్పాట్లు, సదుపాయాలు తదితరాలను ఆమె సమీక్షించారు. ప్రభుత్వ విప్‌గా ప్రజల సంక్షేమానికి మరియు శాసనసభ కార్యక్రమా ల సమర్థ నిర్వహణకు తన పూర్తిస్థాయిలో సామర్థ్యాన్ని వినియోగిస్తానని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా కొందరు అధికారులతో ఆమె చర్చలు జరిపారు. తన బాధ్యతల ప్రాముఖ్యతను గుర్తుచేసుకుంటూ, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే దిశగా అడుగులు వేస్తానని హామీ ఇచ్చారు.

# గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్‌లో జగ్గయ్యపేట కరాటే మాస్టర్ల సంచలన విజయం

### అంతర్జాతీయ స్థాయిలో భారత కరాటే యోధుల ఘనత - ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ అభినందనలు

**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట అక్టోబర్ 14 (రిపబ్లిక్ న్యూస్)** అక్టోబర్ 5న చెన్నైలోని S.I.V.E.T కాలేజీలో జరిగిన World Karate Masters Association (WKMA) ఆధ్వర్యంలోని గిన్నిస్ వరల్డ్ రికార్డ్ ఈవెంట్‌లో భారతదేశానికి చెందిన లక్షమంది కరాటే మాస్టర్లు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ఈ విశేష కార్యక్ర మంలో వారు 30 నిమిషాల పాటు నిరంతరంగా పంచులు, కిక్స్, బ్లాకులు చేసి, చైనాకు చెందిన 80,000 మందితో ఉన్న 20 నిమిషాల రికార్డును అధిగ మించి ప్రపంచ రికార్డ్ సాధించారు. ఈ చారిత్రాత్మక విజయానికి జగ్గయ్యపేట పట్టణానికి చెందిన కరాటే మాస్టర్ ఫైజ్ మీరా షరీఫ్, ఆయన కుమారుడు మొహమ్మద్ అల్లాహ్ షరీఫ్, మరియు విద్యార్థి అబ్దుల్ చంద్ ముఖ్య పాత్ర వహించారు. వీరు



గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సాధించిన జట్టులో భాగమై దేశ గర్వకారణంగా నిలిచారు.

ఈ విజయాన్ని గుర్తించిన World Karate Masters Association వారు సర్టిఫికెట్లు మరియు మెడల్స్‌తో వీరిని సత్కరించారు. వీరి ఘనతను అభినందించేందుకు జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ను వారు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిని శాలువాతో సత్కరించి, శుభాకాంక్షలు తెలియజేశారు. "ఇలాంటి అంతర్జాతీయ గుర్తింపు మన ప్రాంతానికి గర్వకారణం. యువతకు ఇది ప్రేరణగా నిలుస్తుంది" అని ఆయన పేర్కొన్నారు.

**విజేతలు :**మాస్టర్ ఫైజ్ మీరా షరీఫ్ (కరాటే గురువు)
మొహమ్మద్ అల్లాహ్ షరీఫ్ (కుమారుడు)
అబ్దుల్ చంద్ (విద్యార్థి)
అజ్మీర్ చంద్రిక (సహభాగితా)

# ధాన్యం కొనుగోళ్లలో పారదర్శకతకు ప్రాధాన్యం

### - ఆర్డీవో కె. బాలకృష్ణ

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ అక్టోబర్14 (రిపబ్లిక్ న్యూస్)**
నందిగామ: ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్త కుండా, పారదర్శకంగా మరియు సమర్థవంతంగా ధాన్యం కొనుగోలు నిర్వహించాలని ఆర్డీవో కె.బాలకృష్ణఆదేశించారు. ధాన్యం కొనుగోలు సంబంధిత అన్ని విభాగాలు సమన్వయం తో పని చేయాలని సూచించిన ఆయన, ముఖ్యంగా రైతులకు తేమ శాతం (%ఎశీఱర్‌బతీవ ఎశీత్‌వత్%) పై సరైన అవగాహన కల్పించాలని తెలిపారు.
ఆర్డీవో సూచనలు :కొనుగోలు కేంద్రాల్లో తూకం



యంత్రాలు, గన్నీ బ్యాగులు సరిపడా అందుబాటులో ఉంచాలి. ప్రతి ధాన్యం రవాణా వాహనానికి జియో ట్యాగింగ్ తప్పనిసరి. ట్రక్ షీట్లను సక్రమంగా రూపొందించాలి.
రైతు సేవా కేంద్రాల్లో రైతులకు సమగ్ర సమాచారం, మార్గదర్శ కాలు ఇవ్వాలి. మిల్లర్లతో సమన్వయం పెంచి, %బఅశ్రీశ్ఙుఐఅస్త్ర%లో జాప్యం లేకుండా చూడాలి.



పారదర్శకతే ప్రాధాన్యం, రైతుల ప్రయోజనాలే లక్ష్యం.
ఈ కార్యక్రమాన్ని అన్నిస్థాయిల్లో పర్యవేక్షించాలని, ప్రతి దశలో పారదర్శకత పాటించాలని ఆర్డీవో స్పష్టం చేశారు. ఈ సమావేశంలో తహసీల్దార్లు, అగ్రికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్లు (జగ్గయ్యపేట, నందిగామ), ఎంఏఓలు, సివిల్ సప్లైస్ డీటీలు, కస్టోడియన్ అధికారులు, %భాూజూ% సిబ్బంది, రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

## యువ క్రికెటర్లకు అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)

**ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట అక్టోబర్ 14 (రిపబ్లిక్ న్యూస్)**
ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ల కు ఎంపికైన టి.వరుణ్ సాత్విక్ మరియు యన్.రాజేష్ లను జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), పట్టణ మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రరావు హృదయపూర్వకంగా అభినందించారు. టి.వరుణ్ సాత్విక్ అండర్-23 కల్నల్ సికే నాయుడు మల్టీ డే టోర్నమెంట్ కోసం ఎంపికయ్యారు. ఈ టోర్నమెంట్ అనంతపురంలో ఈ నెల 16వ తేదీ నుంచి ప్రారంభం కానుంది. యన్.రాజేష్ ప్రస్తుతం హర్యానా లో జరుగుతున్న అండర్-19 విను మన్కడ్ వన్డే టోర్నమెంట్ లో పాల్గొంటున్నారు. ఈ ఇద్దరు యువ క్రికెటర్లు జడ్పీ బాయ్స్ హై స్కూల్ గ్రౌండ్ వద్ద ఉన్న ఏసీఏ %-% కేడీసీఏ %-% బి.వి.సాగర్ స్పోర్ట్స్




వెల్ఫేర్ అసోసియేషన్ నెక్స్ట్ అకాడమీలో శిక్షణ పొందుతున్నారు. వారి ప్రతిభపై గ్రామ ప్రజలకు గర్వంఈ విజయాలు మరెంతో మందికి స్ఫూర్తిగా నిలవాలి.

# వైద్య సేవల్లో విశేష పురోగతి

### - విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రిలో సమీక్షా సమావేశం

**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ అక్టోబర్14 (రిపబ్లిక్ న్యూస్)**
విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రి లో వైద్య సేవల అభివృద్ధిపై సమీక్షా సమావేశం మంగళవారం ఉదయం నిర్వహించబడింది. ఈ సమావేశంలో విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని), ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశా, ప్రభుత్వ విప్ మరియు సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు, తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ పాల్గొన్నారు.
ఈ సమీక్షలో ఆసుపత్రి ప్రస్తుత స్థితి, వైద్య సేవల నాణ్యత, మౌలిక సదుపాయాలు, మరియు రోగులకు ఎదురవు తున్న సవాళ్లపై చర్చించబడిం ది. నూతన భవనం నిర్మాణానికి సంబంధించి పురోగతిని సమీక్షించారు.
**కేశినేని శివనాథ్** మాట్లాడుతూ : "ప్రభుత్వ ఆసుపత్రిలోని వైద్యుల సేవలు ప్రశంసనీయమై నవి. ప్రైవేట్ హాస్పిటల్స్ లో కూడా సాధ్యం కాని క్లిష్ట ఆపరేషన్లను విజయవంతంగా నిర్వహిస్తున్నారు. అవసరమైన పరికరాలు త్వరలోనే అందజేస్తాం. పరిశుభ్రత మెరుగుపర్చేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటాం."
**బొండా ఉమా :** "కొత్త భవనం త్వరలోనే సిద్ధమవుతుంది. అత్యాధునిక పరికరాలతో మరింత



మెరుగైన వైద్య సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నాం. ప్రభుత్వ వైద్యం ప్రజలకు భరోసా కలిగించేలా మారుతోంది."
**గద్దె రామ్మోహన్ :** "ప్రభుత్వ ఆసుపత్రిని అత్యుత్తమ వైద్య కేంద్రంగా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో పని చేస్తున్నాం. అదనపు వైద్య సిబ్బంది నియామకంపై త్వరలో చర్యలు తీసుకుంటాం."
**కలెక్టర్ లక్ష్మీశా :** "ఆసుపత్రి సేవలపై పూర్తి విశ్వాసం ఉంది. వైద్యులు, సిబ్బంది నిరంతరం ప్రజల కోసం పనిచేస్తున్నారు. అవసరమైన మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది."
**చర్చించిన ముఖ్యాంశాలు :**



ఆసుపత్రిలో అవసరమైన అదనపు వైద్య సిబ్బంది నియామకం
పాత పరికరాల స్థానంలో అధునాతన పరికరాల కొనుగోలుపౌష్టికాహార నాణ్యత పై పర్యవేక్షణ
అత్యవసర సేవల నిర్వహణకు ప్రత్యేక ఏర్పాట్లు
వైద్యుల కోసం నిరంతర శిక్షణ కార్యక్రమాలు
రోగులకు ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించేందుకు చర్యలుఈ సమీక్షా సమావేశం ప్రభుత్వ ఆసుపత్రి భవిష్యత్తుకు ఒక మార్గదర్శిగా నిలిచింది. సమగ్ర ప్రణాళికతో ఆసుపత్రిని ఉత్తమమైన వైద్య కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది సమిష్టిగా కృషి చేయనున్నారు.


## పోలంపల్లి ప్రాజెక్టు -కంచేల వేదాద్రి ఎత్తిపోతల పథకం నిధులపై కీలక సమావేశం



**ఎన్టీఆర్ జిల్లా విజయవాడ అక్టోబర్14 (రిపబ్లిక్ న్యూస్)**జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, ఎంపీ కేసినేని శివనాథ్ (చిన్ని) కలిసి, జలవనరుల శాఖ కార్యదర్శి సాయి ప్రసాద్ ను విజయవాడలో కలసారు. పోలంపల్లి ప్రాజెక్టు రిపేర్లుకంచేల - వేదాద్రి ఎత్తిపోతల పథకం పనులకు నిధుల మంజూరుఈ అంశాలపై సమగ్రంగా చర్చించారు. కార్యదర్శి ప్రతిపాదనలు ఇప్పటికే ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌కు పంపినట్టు తెలిపారు. త్వరితగతిన నిధుల విడుదల జరగాలనే దృష్టితో ముఖ్యమంత్రి ను కలిసి, అవసరమైన చర్యలు తీసుకుంటానని ఎంపీ హామీ ఇచ్చారు. ఇది ప్రజా ప్రయోజనా లను ముందుంచిన సదుపాయా ల కల్పనకు దారి తీసే ఒక సానుకూలమైన ముందడుగు.

## తాగునీరు - సాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం

### పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఎం.పీ. అంబికా, ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ



**అనంతపురం శింగనమల, అక్టోబర్ 14,(రిపబ్లిక్ న్యూస్):**
పుట్లూరు మండలం కందిగోపుల గ్రామంలో మంగళవారం జె.సి. నాగిరెడ్డి తాగునీటి పథకాన్ని ఎం.పీ. అంబికా లక్ష్మీనారాయణ, నియోజకవర్గ ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ పునఃప్రారంభించారు. గత ప్రభుత్వంలో నిలిచిపోయిన జె.సి.నాగిరెడ్డి తాగునీటి పథకానికి రూ.1.50 లక్షల వ్యయంతో ప్రారంభించారు. అనంతరం చింతకుంట గ్రామంలో వాటర్ ప్లాంట్ ను రూ.5 లక్షల వ్యయంతో సి.సి. రోడ్లను ఎంపీ, ఎమ్మెల్యే ప్రారంభించారు. ఎం.పీ. అంబికా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన జే.సీ.నాగిరెడ్డి తాగునీటి పథకాన్ని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు పరిష్కారం చేయడమైనదన్నారు. ఈ పథకం ద్వారా కందిగోపుల, చుట్టుపక్కల గ్రామాలకు తాగునీటి సమస్య పరిష్కారమవుతుందన్నారు. అలాగే ఇచ్చిన మాట కంటే 10 రోజులు ముందుగా సుబ్బరాయసాగర్ కు సాగునీటి విడుదల చేసి, రైతుల పంటలకు సాగునీటి సమస్య లేకుండా చేశామన్నారు. అలాగే గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో తుప్పుపట్టిపోయిన మిడ్ పెన్నారు యంత్రాల మరమ్మతులకు, కాలువల ఆధునీకరణకు ప్రతిపాదనలు పెట్టిన కొద్ది నెలలకే కూటమి ప్రభుత్వం రూ.5.25 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. గండికోట, పుట్లూరు లిఫ్ట్ ఇరిగేషన్ కు ప్రతిపాదనలు పంపినామని, త్వరలో నిధులు విడుదల అవుతాయాని పేర్కొన్నారు. నియోజకవర్గ పరిధిలోని నీటి ప్రాజెక్ట్ లకు, సాగునీటి పారుదలకు నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, విద్యా, ఐ.టి. శాఖల మంత్రి నారా లోకేష్ కి, ఇరిగేషన్ శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకి నియోజకవర్గ ప్రజలు, రైతుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం చింతకుంట గ్రామానికి చెందిన నాగేశ్వర్ రెడ్డి మినీ గోకులం షెడ్ కు భూమి పూజ చేసారు.

## వీరులపాడు మండలం జయంతి గ్రామంలో 1.75 కోట్ల రోడ్లకు శంకుస్థాపన

### - కూటమి ప్రభుత్వం అభివృద్ధి పరుగులు



**ఎన్టీఆర్ జిల్లా వీరులపాడు,
అక్టోబర్ 14:(రిపబ్లిక్ న్యూస్)**
జయంతి గ్రామం నుంచి ఎర్రుపాలెం వరకు ?1.75 కోట్ల నిధులతో నిర్మించనున్న సీసీ మరియు బీటీ రోడ్లకు శంకుస్థాపన జరిగింది. ఈ



కార్యక్రమంలో విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), ఏపీ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. ఈ రోడ్లు నాబార్డు నిధులతో నిర్మించబడతాయి. గ్రామీణ రవాణా సదుపాయాల అభివృద్ధితో ప్రజల జీవన నాణ్యత మెరుగవుతుందని నాయకులు తెలిపారు. ఎంపీ కేశినేని చిన్ని మాట్లాడుతూ, "వైసీపీ పాలనలో వెనుకబడ్డ గ్రామాలు ఇప్పుడు కూటమి పాలనలో వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. ప్రజల సంక్షేమం మా ప్రాధాన్యం," అని తెలిపారు. ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, "ఆర్థిక సవాళ్ళ మధ్య కూడా అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం. ఈ రోడ్లు జయంతి, ఎర్రుపాలెం గ్రామాల ప్రజలకు ఎంతో ఉపయోగపడ తాయి," అని పేర్కొన్నారు. కార్యక్రమానికి పలువురు అధికారులు, స్థానిక ప్రజాప్రతి నిధులు, గ్రామస్తులు, పార్టీ నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. గ్రామస్థులు అభివృద్ధి పనులపై హర్షం వ్యక్తం చేశారు.

## నందిగామలో "సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్" కార్యక్రమం ఘనంగా

**ఎన్టీఆర్ జిల్లా నందిగామ అక్టోబర్14 (రిపబ్లిక్ న్యూస్)**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు నందిగామ పురపాలక సంఘ కార్యాలయంలో "సూపర్ జీఎస్టీ %-% సూపర్ సేవింగ్స్" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ చైర్‌పర్సన్ మండవ




కృష్ణకుమారి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మునిసిపల్ కమిషనర్ జి.లోవరాజు మాట్లాడుతూ, "ఈ స్కీమ్ ద్వారా సామాన్య ప్రజలకూ, మధ్యతరగతి కుటుంబాలకూ గృహనిర్మాణంలో భారీగా ఉపశమనం లభించనుంది. నిర్మాణ సామాగ్రులపై జీఎస్టీ తగ్గించటం ద్వారా నిర్మాణ ఖర్చులు తగ్గి, ప్రజలకు గృహ నిర్మాణం మరింత అందుబాటు లోకి వస్తుంది" అని తెలిపారు. ఈ తగ్గింపుల కింద ఇసుక, సున్నం, ఇటుకలు, సిమెంట్, మార్బుల్స్, గ్రానైట్స్, తలుపులు, కిటికీలు, ప్రేములు తదితర నిర్మాణ సామాగ్రులపై జీఎస్టీ తగ్గింపు వర్తించనుంది. ఈ కార్యక్రమంలో మునిసిపల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఫణి శ్రీనివాసరావు, ఎమినిటీస్ సెక్రటరీలు, స్థానిక బిల్డర్లు, కాంట్రాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## మద్యం బాటిల్ నాణ్యతను గుర్తించడానికి ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్

**బనగానపల్లె అక్టోబర్ 14 రిపబ్లిక్ (న్యూస్)**నంద్యాల జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి ఎస్ రవికుమార్ గారి ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు ప్రవేశపెట్టినటువంటి ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ ప్రతి ఒక్కరూ డౌన్లోడ్ చేసుకొని మద్యం బాటిల్ ను స్కాన్ చేస్తే మద్యం బాటిల్ నాణ్యతను తెలుసుకోవడానికి వీలవుతుందని అలాగే కల్తీ మద్యమా ప్రభుత్వం తయారుచేసిన మద్యమ అన్న విషయాన్ని తెలుసుకోవడానికి వీలుగా యాప్ ను రాష్ట్ర



ప్రభుత్వం ప్రవేశపెట్టడం జరిగిందని బనగానపల్లె ఎక్సైజ్ సీఐ సతీష్ ఎస్సై కమలాకర్ లు తెలిపారు. మంగళవారం నాడు బనగానపల్లె పట్టణంలోని ఎక్సైజ్ కార్యాలయంలో వారు పాత్రికేయుల సమావేశంలో మాట్లాడారు. ప్రతి ఒక్కరూ చరవాణిలో ప్లే స్టోర్ ద్వారా ఏపీ ఎక్సైజ్ సురక్ష యాప్ డౌన్లోడ్ చేసుకుని మద్యం దుకాణాలలో కొనుగోలు చేస్తున్నటువంటి మద్యం బాటిల్ను స్కాన్ చేస్తే నాణ్యత ఉన్న బాటలా కాదా అన్న విషయం అక్కడికక్కడే తెలుస్తుందని వారు చెప్పారు. అలాగే బెల్ట్ షాపులు గాని నాటు సారా గాని అక్రమంగా అమ్ముతున్నట్లు తెలిస్తే తమకు ప్రజలు సమాచారం ఇవ్వాలని ఆ సమాచారాన్ని గోప్యంగా ఉంచి నియంత్రణ చేపడతామని వారు పేర్కొన్నారు. అక్రమంగా మద్యం అమ్మిన 8008828467,9440902589 సంప్రదించవలసిందిగా ఎక్సైజ్ శాఖ అధికారులు కోరారు.

# రాష్ట్ర అభివృద్ధికి గూగుల్ డేటా సెంటర్ ఒక మైలురాయి

**- అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**





**అనంతపురం పారిశ్రామికం, అక్టోబర్ 14, (రిపబ్లిక్ న్యూస్):**
ఏపీకి గూగుల్ డేటా సెంటర్ రావడం వలన టెక్ ప్రపంచంలో ఆంధ్రప్రదేశ్ కు ఇది ఒక చారిత్రాత్మకమైన రోజుగా మిగిలిపోతుందని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. గూగుల్ డేటా సెంటర్‌ను విశాఖలో ఏర్పాటు చేసేందుకు ఒప్పందం కుదరడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర అభివృద్ధిలో ఇది ఒక సువర్ణ అధ్యయంగా మిగిలిపోతుందని తెలిపారు. గూగుల్ ఆంధ్రప్రదేశ్? కి రావడం వలన డిజిటల్ ఇన్నోవేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాల్లో కొత్త మార్పులు ఉంటాయన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి వలన మైక్రోసాఫ్ట్ హైదరాబాద్ వచ్చిన తరువాత అనేక ఐటీ కంపెనీలు అక్కడికి వచ్చాయన్నారు. హైటెక్ సిటీతో ప్రపంచ ఐటీ రంగంలో హైదరాబాద్ కు ఒక ప్రత్యేక గుర్తింపు ఏర్పడిందన్నారు. అదే విధంగా గూగుల్ రాకతో ఏపీలోని విశాఖకు కూడా అదే స్థాయి గుర్తింపు వస్తుందన్నారు. ఐటీ రంగం మరింత ఊపు ఇది ఎంతగానో దోహదపడ తుందన్నారు. గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుతో 1.88 లక్షల మందికి ఉపాధి లభించనుందని తెలిపారు. గత 16 నెలలుగా రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొచ్చేందుకు సీఎం చంద్రబాబు, ఐటీ మంత్రి నారా లోకేష్ చేస్తున్న కృషికి నిదర్శనం గూగుల్ డేటా సెంటర్ రావడమేనన్నారు. గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు విశేష కృషి చేసిన సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్‌లకు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## "ఓట్ చోర్ .. గద్ది చోడ్" సంతకాల సేకరణ

**యం.యం.డి.ఇమామ్**

**సేవ్ డెమోక్రసీ - సేవ్ ఇండియా నినాదంతో ఓటు చోరి పై ప్రజలకు అవగాహన**



**అనంతపురం కార్పొరేషన్, అక్టోబర్ 14, (రిపబ్లిక్ న్యూస్):**ఏఐసిసి, ఏపిసిసి అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిలా రెడ్డి పిలుపు మేరకు అనంతపురం జిల్లా డిసిసి అధ్యక్షులు వై.మధుసూధన్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ డిసిసి జిల్లా ప్రధాన కార్యదర్శి, ఏపీసీసీ (కేకేసి) రాష్ట్ర కార్యదర్శి యం.యం.డి.ఇమామ్ ఆధ్వర్యంలో మంగళవారం అనంతపురంలో "ఓట్ చోర్ - గద్ది చోడ్" అనే నినాదంతో పలు చోట్ల సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో సేవ్ డెమోక్రసీ సేవ్ ఇండియా నినాదంతో ప్రజలకు ఓట్ల చోరి పై అవగాహన కల్పిస్తూ చేపట్టిన సంతకాల సేకరణ కార్యక్రమానికి పలు చోట్ల ప్రజల నుండి విశేష స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ గత ఎన్నికలలో దేశవ్యాప్తంగా జరిగిన ఓటర్ల జాబితా అవకతవకలపై కేంద్రంలో ఉన్న యన్.డి.ఏ వ్యవహరిస్తున్న తీరు పై రాహుల్ గాంధీ మీడియా ద్వారా వెలుగులోకి తెచ్చిన పలు విషయాలను ప్రజలకు ఓట్ చోరి పై అవగాహన కల్పించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంతకాల సేకరణ కార్యక్రమానికి అన్ని వర్గాల ప్రజల నుండి మద్దతు రోజు రోజుకు పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి నియోజక వర్గం నుండి 15వేల సంతకాలు, అనంతపురం జిల్లా వ్యాప్తంగా 1లక్ష సంతకాలు సేకరిస్తున్నట్లు తెలిపారు. ఫేక్ ఓట్లతో ఓట్ చోరీ దేశంలో ప్రజాస్వామ్యాన్ని నాశనం చేస్తూ ప్రజల భవిష్యత్తుతో ఆడుకుంటున్న (బిజెపి) కేంద్ర ప్రభుత్వానికి గట్టిగా బుద్ధి చెప్పే విధంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంతకాల సేకరణ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు మద్దతుగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో మైనూ, యస్.యం.భాష, రాజు, రఫీ, సమీర్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కూలీల వాహనాలు బోల్తా

**20 మంది మహిళలకు గాయాలు -పలువురి పరిస్థితి విషమం**

**పెసర వాయి సమీపంలో ప్రమాదం -క్షతగాత్రులకు నంద్యాల ప్రభుత్వాసుపత్రిలో చికిత్స**



ఘటనా స్థలంలో బోల్తా పడిన వాహనాల దృశ్యం



తీవ్ర గాయాల పాలైన మౌలాలి, డ్రైవర్ వెంకటరాముడు



హాస్పటల్లో చికిత్స అందిస్తున్న దృశ్యం



ప్రమాద స్థలం వద్ద గుమిగూడిన వ్యవసాయ కూలీలు

**బండి ఆత్మకూరు, అక్టోబర్ 14,( రిపబ్లిక్ న్యూస్):-**
వారందరూ రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేదలు. ఉన్న ఊరిలో వ్యవసాయ పనులు లేక పిల్లల భవిష్యత్తు కోసం తెల్లవారుజామునే నిద్రలేచి సద్ది చేత పట్టుకొని వాహనాల్లో చుట్టుపక్కల గ్రామాలకు వెళ్లి ఉదయం నుంచి సాయంత్రం వరకు పొలం పనులు చేసి రాత్రిలోపు ఇల్లకు చేరుకుంటారు. ఇలాంటి కష్టజీవులకు అప్పుడప్పుడు రోడ్డు ప్రమాదాలు జరిగి కొందరు ప్రాణాలు కోల్పోతే మరికొందరు కాళ్లు చేతులు విరిగి మంచానికి పరిమితమైన ఘటనలు గతంలో చాలానే ఉన్నాయి. ఇలాంటి ఘటనే సోమవారం ఉదయం గడివేముల మండలం, పెసర వాయి సమీపాన చోటుచేసుకుంది. బండి ఆత్మకూరు మండలం భోజనం గ్రామానికి చెందిన మ్యాక్సీ వాహనంలో అదే గ్రామానికి చెందిన పలువురు వ్యవసాయ కూలీలు,పెద్దదేవలాపురం గ్రామానికి చెందిన మరింత మంది వ్యవసాయ కూలీలు అందరూ కలిసి మిడుతూరు మండలం, బైరాపురం గ్రామానికి పొలం పనులకు వెళ్లే క్రమంలో ప్రమాదవశాత్తు మ్యాక్సీ వాహనం బోల్తా పడి అందులో ఉన్న వారందరికీ గాయాలయ్యాయి. ఈ వాహనంతో పాటు వెలుగోడు మండలం, తిమ్మనపల్లి గ్రామానికి చెందిన ఆటోలో మోత్కూరు, పెద్దదేవలాపురం గ్రామాలకు చెందిన మహిళలు బైరాపురం గ్రామానికి పోలం పనులకు వెళుతున్నారు. ఒకదాని తర్వాత ఒకటి వెళుతున్న క్రమంలో పెసర వాయి సమీపంలో అదుపుతప్పి రెండు వాహనాలు (ఆటో, మ్యాక్షి )ఒకేసారి పంట కాలువలో బోల్తా పడ్డాయి. దీంతో పెద్దదేవలాపురం గ్రామానికి చెందిన 15 మంది, భోజనం గ్రామానికి చెందిన అయిదుగురు మహిళలకు గాయాలయ్యాయి. కాగా ప్రమాద విషయం తెలుసుకున్న ఆయా గ్రామాల ప్రజలు హుటాహుటిన సంఘటన స్థలానికి వెళ్లి క్షతగాత్రులను 108 వాహనాల ద్వారా నంద్యాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో పెద్దదేవలాపురం గ్రామానికి చెందిన మౌలాభి, కళావతి, మాధవి, పద్మావతి, బాల లక్షమ్మ రామేశ్వరి, దస్తగీరమ్మ, వరలక్ష్మి, సుధా, రాములమ్మలతో పాటు భోజనం గ్రామానికి చెందిన దూదేకుల బజారమ్మ, ఇర్ల నాగలక్ష్మమ్మ, దూదేకుల హుస్సేనమ్మ,సుభద్రలతో డ్రైవర్ వెంకటరాముడు, ఆటో డ్రైవర్ తిమ్మయ్యలు గాయాల పాలయ్యారు. వీరితో పాటు మరింత మంది గాయాల పాలయ్యారు.వీరిలో ముగ్గురి పరిస్థితి విషమంగా ఉండటంతో అత్యవసర విభాగంలో చికిత్స అందిస్తున్నట్లు స్థానికులు తెలిపారు. అలాగే మరికొందరికి కాళ్లు చేతులు విరిగి తీవ్రంగా గాయపడినట్లు వివరించారు. విషయం తెలుసుకున్న గడివేముల పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.





# రాష్ట్రంలో నకిలీ మద్యం కుంభకోణం

**నగర శివారు పాపంపేటలో భూకబ్జా**

**పరిటాల సునీతను విమర్శిస్తే కందికుంటకు ఎక్కడ బాధయిందో**

**కందికుంట అలియాస్ రమేష్‌రెడ్డి జాగ్రత్త**

**జైలుకు పోకుండా చూసుకో**

**కరెప్షన్ కోసం రాజకీయాలా..ఇలాంటి ఆలోచనలు మానుకో**

**రాప్తాడు మాజి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి**



**అనంతపురం రాప్తాడు, అక్టోబర్ 14, (రిపబ్లిక్ న్యూస్):**
రాష్ట్రంలో బయట పడిన నకిలీ మద్యపు దంపులు, ఫ్యాక్టరీల వ్యవహారం రాష్ట్ర ప్రతిష్టను దేశ వ్యాప్తంగా బజారుపాలు చేసిందని రాప్తాడు మాజి ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి మండిపడ్డారు. మంగళవారం అనంతపురంలోని వైఎస్సార్‌సిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నకిలీ మద్యం కుంభకోణంపై సీబీఐ విచారణ జరపాలని ఎంపీ మిథున్‌రెడ్డి కోరిన గంటల వ్యవధిలోనే చంద్రబాబు సిట్‌ను ఏర్పాటు చేశారు. జనార్దన్‌రావు అనే ముద్దాయి వాంగ్మూలం రికార్డు చేసి కన్ఫెషన్ స్టేట్‌మెంట్ కింద మెజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచడమమో లేదా ఆయన అప్రూవర్‌గా మారితే 164 స్టేట్‌మెంట్ రికార్డ్‌చేసి కోర్టు ఎదుట హాజరుపరచాలి. ఇదేమీ చేయకుండా నకిలీ మద్యం కుంభకోణం వెనుక రాష్ట్ర పెద్దల హస్తం ఉందని ప్రజలు నమ్ముతుండడంతో దిగజారుతున్న ప్రభుత్వ పరువును నిలబెట్టుకునే క్రమంలో ప్రతిపక్షంపై బురదజల్లేందుకు ముద్దాయి మాట్లాడినట్లు ఒక వీడియోను విడుదల చేశారు.సిట్ అధికారులు ఇన్విస్టిగేషన్ మొత్తం వీడియోను విడుదల చేస్తారా? రాష్ట్రంలో జరిగిన ఏ ఒక్క క్రైంలోనైనా ఇలా ఇన్విస్టిగేషన్ చేసిన వీడియోలను విడుదల చేశారా? ఎవరికి ప్రయోజనాలు చేకూర్చేందుకు ఇలా చేశారు. జోగి రమేష్ చెబితేనే చేశానని చెబుతున్న జనార్దన్‌రావు, ఇచ్చిన స్టేట్‌మెంట్, కన్ఫెషన్ ఆధారంగా ముందుగా కోర్డు ముందుంచాలి. ఈ కన్ఫెషన్ ఆధారంగా విచారణకు అనుమతి ఇవ్వాలని కోర్డును అడగొచ్చు.
కేవలం బురదజల్లేందుకు టీడీపీ మీడియా, సోషల్ మీడియాకు అందజేసి ప్రచారం చేయించడం సిగ్గుచేటు. రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం సిగ్గుతో తలవంచుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. 2014%-%19 చంద్రబాబు హయాంలో అబ్కారీ ఆదాయం రూ. 70 వేల కోట్లు. 2019%-%24లో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో లక్షా 5 వేల కోట్ల ఆదాయం. అంటే 50 శాతం ఆదాయం పెరిగింది. అదే లెక్కన ప్రస్తుతం 2024%-%29లో లక్షా 70 వేల కోట్ల ఆదాయం రావాలి. ఇప్పటిదాకా 12 నెలల కాలంలో కేవలం 13 వేల కోట్ల ఆదాయం వచ్చింది. తక్కిన సొమ్మంతా ప్రభుత్వ ఆదాయానికి గండికొట్టారు.మద్యం షాపులు, బెల్టుషాపులు, పర్మిట్‌రూంలు మీరే ఏర్పాటు చేసుకుని ప్రభుత్వ బేవరీజ్ కంపెనీల నుంచి కాకుండా ప్రైవేట్‌గా నకిలీ మద్యం అమ్మకాలతో ప్రభుత్వ పెద్దలు 15 వేల కోట్లు కొల్లగొట్టారు. ఇదంతా ప్రభుత్వ ఖజానాకు వెళ్లాల్సిన సొమ్మే.

### 15 వేల కుటుంబాల ఇళ్లు, స్థలాలను కబ్జా భూములుగా తప్పుడు రిజిస్టర్ చేసుకుంటూ...

రాష్ట్రంలో ఎన్నడూ చూడనటువంటి భూకబ్జా అనంతపురం నగర శివారులోని పాపంపేట పొలంలో చేస్తున్నారు. 930 ఎకరాల శోత్రియం భూముల్లో నివాసం ఉంటున్న 15 వేల కుటుంబాల ఇళ్లు, స్థలాలను కబ్జా భూములుగా తప్పుడు రిజిస్టర్ చేసుకుంటూ పాగా వేయాలని చూస్తున్నారు. రిజిస్టర్ గారూ మీకు ఏమంత్రి ఒత్తిడి పెట్టారు, ఏ ఎంఎల్ఏ ఒత్తిడి పెట్టారు, లేదంటే సీఎంఓ ఒత్తిడి పెట్టిందా?. మీకు కళ్లు కనిపించలేదా?
60 ఏళ్లుగా ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు, కార్మికులు, చిన్న వ్యాపారాలు చేసుకునేవారు, ఆటో కార్మికులు, కార్పెంటర్లు, బేల్దార్లు నివాసాలు ఏర్పాటు చేసుకుంటే పరిటాల సునీత బంధువులు, ఆమె గ్రామస్తులు జీపీఏ చేసుకున్నారు.

### ఈ స్థలాలు మావేనంటూ చాలాచోట్ల కబ్జాదారులు బోర్డులు

కలెక్టర్ గారు కళ్లు మూసుకున్నారా? జిల్లా రిజిస్టర్ కళు మూసుకున్నారా? జిల్లా తెలుగుదేశం పార్టీ కళ్లు మూసుకుందా? ముఖ్యమంత్రి కార్యాలయం కళ్లు మూసుకుందా? ఇంటిలిజెన్స్‌వర్గాలు కళ్లు మూసుకున్నాయా?. వేలాదిమంది పాపంపేట ప్రజలు బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నారు. 5 నెలల కిందట ఇలానే 20 ఇళ్లను నేలమట్టం చేశారు. ఈ స్థలాలు మావేనంటూ చాలాచోట్ల కబ్జాదారులు బోర్డులు ఏర్పాటు చేశారు. దీనిపై పరిటాల సునీతను విమర్శిస్తే కందికుంట ప్రసాద్‌కు ఎక్కడ బాధయిందో. పిల్లికి ఎలుక సాక్ష్యం చెప్పినట్లు అనేక రకాలుగా ఆయన బాధను వ్యక్తం చేస్తున్నాడు. జిల్లాలో 50 వేల ఇళ్ల నిర్మాణాలు ఆగిపోయింది వాస్తవమా?కాదా? అనేది మంత్రి పార్థసారథిని అడుగు. ధర్మవరంలో నేసేవారితో కోట్ల రూపాయలు వసూళ్లు చేసింది పరిటాల శ్రీరామ్ కాదా? అనేది మీ కులస్తులైన పెద్దలతో అడుగు. అవునా..కాదా? అక్కడున్న మంత్రి సత్యకుమార్‌ను అడుగు. పరిటాల సునీత రాసిన లేఖ వల్ల ఇళ్ల నిర్మాణాలు ఆగిపోయాయో లేదో హిందూపురంలో బాలకృష్ణ, అనంతపురంలో దగ్గుబాటి, రాప్తాడులో సునీతను అడుగు. మీకేమో వందల కోట్ల నివాస భవనాలుండాలి. కోట్ల రూపాయల కారుల్లో తిరగాలి. పేదవాడికి ప్రభుత్వం లక్షా 80 వేలుతో ఇల్లు నిర్మించాలని తలస్తే వాటిని మీరు ఆపేస్తున్నారు. ఇది శాడిజమా లేదంటే మీ అత్యాశా?

### కందికుంట ప్రసాద్? లెక్సస్ కారు గిఫ్ట్ ఇచ్చినారా..నచ్చిందా

హంద్రీనీవా కాలువ లైనింగ్ ఏర్పాటు చేస్తే భూగర్భజలాలు కిందకు ఇంకవు. లక్షల ఎకరాల భూములు బీళ్లుగా మారతాయి. రైతులు ఊళ్లు వదులుతారని అన్ని రాజకీయ పార్టీలు గగ్గోలు పెడితే ఏమి చేశావు కందికుంట ప్రసాద్? లెక్సస్ కారు గిఫ్ట్ ఇచ్చినారా...నచ్చిందా కందికుంట ప్రసాద్. క్యాష్ గిఫ్ట్‌కూడా ఇచ్చినట్లుండలా. కార్ల గిఫ్ట్‌లు, క్యాష్ గిఫ్ట్‌ల కోసం రైతుల జీవితాలను పణంగా పెడతారా?. దానిపై మేము ప్రశ్నిస్తే మాపై విమర్శలు చేస్తారా?

# కుప్పం షాదీఖానా చైర్మన్గా సర్దార్ భాష.





**కుప్పం రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్ 14**

ప్రభుత్వ వీప్ కంచర్ల శ్రీకాంత్ ప్రతిపాదనల మేరకు కుప్పం షాదీఖానా చైర్మన్గా తెలుగుదేశం పార్టీ మైనార్టీ సీనియర్ నేత సర్దార్ భాషా తో పాటు సభ్యులుగా మరో నలుగురిని నియమిస్తూ జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.సభ్యులుగా అబ్దుల్ గఫార్, ఫరుక్, మహదార్, సహనజ్, ఉర్దూ అకాడమీడైరెక్టర్ కొనసాగుతారు. కన్వీనర్ గా జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఉంటారు. నూతనంగా నియమితులైన కుప్పం షాదీఖానా చైర్మన్ సర్దార్ భాష మరియు కమిటీ సభ్యులను ఎమ్మెల్సీ శ్రీకాంత్ ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా చైర్మన్ సర్దార్ భాష మాట్లాడుతూ. తనపై నమ్మకముతో పదవి అప్పగించిన సీఎం చంద్రబాబు నాయుడు ప్రభుత్వ విప్ కంచర్ల శ్రీకాంత్ ఆర్టిసి వైస్ చైర్మన్ మునిరత్నం పి కే యం కూడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. .ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మైనారిటీ నాయకులు అజ్మతుల్లా, అన్సర్ భాష, నబీ ఉల్లా, గణి ఉల్లా,ఖాసీం జాలు. జమీర్ ఉమెర్, ముజీబ్,జావిద్, రియాజ్ ఇస్మాయిల్, అల్లా భగష్, ఇర్ఫాన్, బళ్లా జమీర్, ఖాదర్, సాగీర్, ఆదిల్, నిస్సార్,ఉబేద్

# వేదాద్రి కంచల ఎత్తిపోతల పథకం నిధులపై కీలక సమావేశం







**ఎన్టీఆర్ జిల్లా నందిగామ అక్టోబర్14 (రిపబ్లిక్ న్యూస్)**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య, ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని), మరియు జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) మంగళవారం జలవనరుల శాఖ కార్యదర్శి సాయిప్రసాద్ తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వేదాద్రి కంచల ఎత్తిపోతల పథకం మరమ్మత్తు పనుల నిధుల మంజూరు,చందర్లపాడు మండలం గుడిమెట్ల శ్రీ (వెంకటమ్మ కట్ట) మంజూరు చేయడం, మరియు కంచికచర్ల మండలం మొగులూరు, పెండ్యాల ఎత్తిపోతల పథకాల ట్రాన్స్ఫార్మర్ల మంజూరు గురించి కీలక చర్చలు సాగాయి.ప్రతిపాదిత అభివృద్ధి పనుల కోసం సిఫార్సు లేఖలు జలవనరుల శాఖ కార్యదర్శికి అందజేయగా, కార్యదర్శి ఈ ప్రతిపాదనలను ఆర్థిక శాఖకు ముందుకు పంపినట్లు తెలియ జేశారు. అలాగే ముఖ్యమంత్రి ను కలిసి నిధుల విడుదల కోసం తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ సమావేశం ప్రాజెక్టుల పురోగతికి గణనీయ మైన మార్గం కానుందని నేతలు అభిప్రాయపడ్డారు.

# వడ్డెర్లందరూ సంఘటితమైతేనే.. అన్ని విధా లా అభివృద్ధి సాధ్యం

## ఓసిసిఐ రాష్ట్ర అధ్యక్షురాలు లక్ష్మీదేవి పిలుపు



**గుంతకల్లు, అక్టోబరు 14( రిపబ్లిక్ న్యూస్)**

అనంతపురం జిల్లా గుంతకల్ పట్టణంలో వడ్డెర్ల కులస్తులందరూ సంఘటితమైతేనే అన్ని రంగాల్లోనూ రాణించేందుకు సాధ్యమవుతుందని ఓడి కమ్యూనిటీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ( ఓసిసిఐ) రాష్ట్ర అధ్యక్షురాలు లక్ష్మీదేవి పిలుపునిచ్చారు. ఈ మేరకు గుంతకల్లు పట్టణంలోని దోనిముక్కల రోడ్డులో నిర్మాణంలో ఉన్న వడ్డెర్ల కమ్యూనిటీ భవనంలో మంగళవారం ఆ కులస్తుల నియోజకవర్గ స్థాయి ముఖ్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన వారిని ఉద్దేశించి ఆమె మాట్లాడారు. భవన నిర్మాణ రంగంలో కీలకంగా ఉన్న వడ్డెర్ల కులస్తులను ప్రభుత్వాలు, పాలకులు పట్టించుకోవడంలేదని ఆమె విచారం వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఓట్ల కోసం అన్ని రాజకీయ పార్టీలు కల్లి బొల్లి కబుర్లు చెబుతూ ఓట్లు దండుకొని అనంతరం గద్దెనెక్కాక వడ్డెర్ల సంక్షేమాన్ని విస్మరిస్తున్నాయని విమర్శించారు. అందుకే వడ్డెర్లందరూ సంఘటితమైతేనే ప్రభుత్వాలు, పాలకుల మెడలు వంచి అన్ని రంగాల్లోనూ రాణించేందుకు వీలవుతుందని అభిప్రాయపడ్డారు. అనంతరం వడ్డెర్ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వడ్డే మంజుల మునిస్వామి మాట్లాడుతూ.. ప్రభుత్వాలు, పాలకులు మారుతున్నప్పటికీ నేటికీ వడ్డెర్లకు సముచితస్థానం లభించడం లేదన్నారు. అధికారంలోకి వస్తున్న వివిధ రాజకీయ పార్టీలు తమ ప్రభుత్వాలు ఏర్పాటయ్యాక వడ్డెర్ల రాజకీయ ఎదుగుదలకు సహకరించడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం వడ్డెర్లను గుర్తించి రాజకీయ పదవులను గానీ, నామినేటెడ్ పదవులను గాని కేటాయించాల్సిందిగా డిమాండ్ చేశారు. ఓసిసిఐ రాష్ట్ర కార్యనిర్వాహక ప్రధాన కార్యదర్శి బత్తులమారుతి ప్రసాద్ మాట్లాడుతూ వడ్డెర్లందరూ ఐకమత్యంగా ఉంటూ ప్రభుత్వాలపై ఒత్తిడి తేవడం ద్వారా సమస్యల పరిష్కారంతో పాటు అభివృద్ధి సాధ్యమవుతుందని చెప్పారు. ఈ సమావేశంలో ఆనంద్ చిరంజీవి నాగరాజు తిరుపతయ్య (ఆత్మ కమిటీ మాజీ చైర్మన్, రామగిరి), సుధాకర్ (గుంతకల్లు మండలం టీడీపీ బీసీ సెల్ కార్యదర్శి, పాత కొత్తచెరువు), మనోజ్ కుమార్ (బిజెపి జిల్లా కార్యదర్శి, పామిడి), ఆర్. కె. రవికుమార్ (టిడిపి బీసీ సెల్ నాయకులు, కొండాపురం), సుబ్బరాయుడు (గుంతకల్లు మండలం వడ్డెర సంఘం నాయకులు) తదితరులు పాల్గొన్నారు.

# లౌకిక శక్తులు కలిసి పోరాటం చేయాలి

## జిల్లా కార్యదర్శి వలి

## “రాజకీయ పరిణామాలు మైనారిటీల కర్తవ్యం” అనే అంశం పై సదస్సు



**అనంతపురం కార్పొరేషన్, అక్టోబర్ 14, (రిపబ్లిక్ న్యూస్):**

నగరంలో ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో “ప్రస్తుత రాజకీయ పరిణామాలు మైనారిటీల కర్తవ్యం” అనే అంశం పై మంగళవారం సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు జిల్లా కార్యదర్శి వలి అధ్యక్షత వహించగా ముఖ్య వక్తగా ఆవాజ్ , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముహమ్మద్ అబ్దుల్లా చిస్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిస్తి మాట్లాడుతూ అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్ర రాజకీయ పరిణామాలను వివరిస్తూ మైనారిటీల కర్తవ్యాన్ని గుర్తు చేశారు. ప్రపంచవ్యాప్తంగా అమెరికన్ సామ్రాజ్యవాదం ఏక ధ్రువ ప్రపంచంగా ఉన్నటువంటి పరిస్థితులకు భిన్నంగా షాంగై, బ్రిక్స్ కూటములు అంటూ బహుళ ధ్రువ ప్రపంచం వైపుగా అడుగులు వేస్తుందని ఇది శుభ పరిణామం అని అన్నారు. జాతీయ పరిణామాలలో మూడవసారి అధికారంలో వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం పూర్తి మెజార్టీ సాధించినప్పటికీ తన మతోన్మాద ఎజెండాను అమలు చేయడంలో ఎక్కడా వెనక్కి తగ్గలేదన్నారు. దేశవ్యాప్తంగా మైనారిటీల పైన వక్ఫ్ సవరణచట్టం, హిజాబ్ హలాల్ అజాన్ నమాజ్ అంటూ దాడులు జరుగుతున్నాయని దీనికి వ్యతిరేకంగా లౌకిక శక్తులు అన్నీ కలిసి పోరాటం చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మైనారిటీలకు ఇచ్చిన హామీలు సూపర్ 10 అమలు చేయడంలో విఫలమైందని ఎద్దేవా చేశారు. దక్షిణాదిన మతోన్మాద ప్రమాదం పొంచి ఉందని మరీ ముఖ్యంగా రాష్ట్రంలో జనసేన పార్టీ పవన్ కళ్యాణ్ ని అడ్డం పెట్టుకొని సనాతన ధర్మం, హైందవ శంఖారావం, తిరుపతి లడ్డు మొదలగు అంశాలతో హిందువులను రెచ్చగొడుతూ విద్వేషాలను పెంచే విధంగా ఉందన్నారు. చాపకంగా నీరు లాగా బిజెపి తన ఎజెండాను అమలు చేస్తుందని దీనికి వ్యతిరేకంగా అభ్యుదయ లౌకిక శక్తులతో కలిసి ఆవాజ్ పోరాటం చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు రామిరెడ్డి మాట్లాడుతూ హిందూ ముస్లింల మధ్య చిచ్చు పెడుతున్నారని కేంద్రంలో బిజెపి ముస్లిం ఎక్కడైనా గుళ్ళ దగ్గర వ్యాపారం చేస్తుంటే వాళ్ళ దగ్గర కొనరాదని ప్రచారం చేస్తూ దాడులు చేస్తున్నారన్నారు. పవన్ కళ్యాణ్ పేరుతో సనాతన ధర్మం అంటూ బిజెపి బలపడడానికి చూస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మసూద్ ఇర్ఫాన్, గఫూర్, జీవఇస్మాయిల్, హాజీ లతీఫ్ గౌస్, చాందు భాష, ఫయాజ్, ఆజం ఫాదర్ సంఘం నాయకులు యేసయ్య, ఆది, డేవిడ్, నూర్జహాప్రూబి, ముంతాజ్ తదితరులు పాల్గొన్నారు

# యువతకు ప్రోత్సాహంగా 7వ వార్డు వడ్డేపల్లిలో బ్రేక్ డాన్స్ కళాకారులకు ఆర్థిక సాయం



**కుప్పం, రిపబ్లిక్ న్యూస్,అక్టోబర్ 14:**

కుప్పం పట్టణంలోని 7వ వార్డు వడ్డేపల్లి ప్రాంతానికి చెందిన యువత బ్రేక్ డాన్స్ కళలో రాణిస్తూ ఇప్పటికే పలు ప్రదర్శనల ద్వారా స్థానికంగా మంచి గుర్తింపు పొందుతున్నారు. యువతలో ఉన్న ప్రతిభను గుర్తించిన టిడిపి నాయకులు, 11వ క్లస్టర్ ఇన్చార్జి కన్నన్ వారిని వ్యక్తిగతంగా కలుసుకుని ప్రోత్సాహకంగా ఐదు వేల రూపాయల ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ సందర్భంగా కన్నన్ మాట్లాడుతూ యువత తమ ప్రతిభను సానుకూల దిశలో వినియోగించుకుని, కుప్పం పేరు మరింత ఎత్తుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. బ్రేక్ డాన్స్ లాంటి ఆధునిక కళారూపాల్లో యువత పాల్గొనడం ఆనందకరమని, భవిష్యత్తులో ఇలాంటి ప్రతిభావంతులైన కళాకారులకు మరింత సహకారం అందిస్తామని తెలిపారు. స్థానికులు యువ కళాకారులను అభినందిస్తూ, యువతకు ఇలాంటి ప్రోత్సాహం అందించడం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.

# చారాల ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా గణాంక అధికారి



**చౌడేపల్లి అక్టోబర్ 14 రిపబ్లిక్ న్యూస్**

మండలంలోని పంచాయతీ కేంద్రం చారాల ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా ఆరోగ్య గణాంకాధికారి జార్జి సందర్శించారు ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ మాత శిశు మరణాలను అరికట్టాలన్నారు ఆరోగ్య కేంద్రం పరిధిలోని గర్భవతులను గుర్తించి వారూ జన్మించబోయే శిశువు ఆరోగ్యవంతంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు అందుకోసం ఆరోగ్యం పౌష్టికాహారం పై గర్భవతులు బాధితులకు అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా అధిక ప్రమాదం స్థితిలో ఉన్న గర్భవతులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు గ్రామీణ ప్రాంతాల్లో సందర్శించి అందరి ఆరోగ్య భద్రత బాధ్యతలు తీసుకొని ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించేందుకు కృషి చేయాలని సిబ్బందికి సూచించారు.అనంతరం విలేజ్ క్లినిక్ లో జరుగుతున్న పలు ఆరోగ్య విషయాలపై చర్చించారు ఈ కార్యక్రమంలో డిపిఎం రామ్మోహన్, ఏఎన్ఎంలు, ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, పాల్గొన్నారు.

# గుంతకల్ పట్టణంలో ఘనంగా సుప్రీం హీరో సాయి ధరంతేజ్ జన్మదిన వారోత్సవాలు...

**సామాజిక బాధ్యతతో పవర్ శేఖర్ మిత్ర బృందం ఆధ్వర్యంలో మానసిక వికలాంగుల పాఠశాలలో కేక్ కటింగ్ మరియు అన్నదాన కార్యక్రమం.**

**ముఖ్యఅతిథిగా హాజరైన గుంతకల్ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త వాసగిరి మణికంఠ**





**గుంతకల్ అక్టోబర్ 14 (రిపబ్లిక్ న్యూస్)** అనంతపురం జిల్లా గుంతకల్ పట్టణం, హౌసింగ్ బోర్డ్ కాలనీ. అన్నపూర్ణేశ్వరి “డొక్కా సీతమ్మ పద్మభూషణ్ మెగాస్టార్ కొణిదెల చిరంజీవి జనసేనాని కొణిదెల పవన్ కళ్యాణ్ సేవ స్ఫూర్తితో మెగా సుప్రీం హీరో సాయిధరమ్ తేజ్ జన్మదిన వారోత్సవాల్లోలి భాగంగా గుంతకల్ పట్టణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాయిధరమ్ తేజ్ యువత అధ్యక్షులు పవర్ శేఖర్ ఆధ్వర్యంలో మానసిక వికలాంగులకు” అన్నదాన కార్యక్రమం మెగా అభిమానులు, జనసేన శ్రేణులు సమక్షంలో ఘనంగా నిర్వహించారుఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు కురుబ పురుషోత్తం చిరంజీవి యువత అధ్యక్షుడు పాండు కుమార్ జనసేన పార్టీ సీనియర్ నాయకులు పామయ్య, శ్రీ రామకృష్ణ, గాజుల రాఘవేంద్ర, కథల వీధి అంజి, సుబ్బయ్య, అమర్, హెచ్ పి సి శేఖర్, మంజు, పరశురాం, ముద్దలాపురం ప్రసాద్, శివ, శివ కుమార్, తేజలి తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కార్మిక సంఘాన్ని బలోపేతం చేయండి

## -సిపిఐ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.కేశవ రెడ్డి



**కూడేరు వ్యవసాయం, అక్టోబర్ 14, (రిపబ్లిక్ న్యూస్):**

జిల్లా లో వ్యవసాయకార్మిక సంఘాన్ని బలోపేతం సేయడానికి ప్రతి ఒక్క వ్యవసాయ కార్మికసభ్యులు కృషి సేయాలని సిపిఐ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కేశవరెడ్డి అన్నారు. మంగళవారం కూడేరులోని విగ్నేశ్వర కాలనీలో వ్యవసాయ కార్మిక సంగం తాలూకా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కేశవరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో 40 వేల సభ్యత్వ, 350 గ్రామ సంఘాలు ఏర్పాటు చేయాలన్నారు. అందుకోసం అక్టోబర్ 14 నుంచి డిసెంబర్ 31 వరకు సభ్యత్వ నమోదు కార్యక్రమం సేపట్టినట్లు ఆయన తెలిపారు. ఇందులో భాగంగా కూడేరు, వజ్రకరూరు,ఉరవకొండ విడపనకల్ మండలాల నుంచి దాదాపు 4 వేల సభ్యత్వం, 50 గ్రామ సంఘాలు చేయాలనీ నిర్ణయించినట్లు తెలిపారు. గ్రామాల్లో గ్రామ కమిటీలు వేసి సభ్యత్వ నమోదు సేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ సభ్యత్వ నమోదుకు ప్రతి ఒక్క వ్యవసాయ కార్మికుడు సహకరించాలన్నారు. ప్రభుత్వం అమలు సేస్తున్న సూపర్ సిక్స్ లో భాగంగా నిరుపేదలకు ఇళ్ల స్థలం ఇచ్చి ఇండ్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు నారాయణమ్మ, జిల్లా సహాయకార్యదర్శి బండారు శివ, మలరాయుడు, కార్యదర్శి చెన్న రాయుడు, మండల అధ్యక్షులు టీ. రమణ, నాయకులు బొగ్గ వెంకటేష్, ఎన్. వెంకటేష్, చిన్న భీమన్న, దనరాజ్, ముత్యాలన్న, సంజమ్మ,వన్నూరుమ్మ, వనజమ్మ తదితరులు పాల్గొన్నారు

# హిందువుల మనోభావాలు దెబ్బతీయకండి

## దేవాలయాల జోలికి వెళ్ళకండి

**ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి జోక్యం తో రైల్వే స్టేషన్ సమీపంలో సద్దుమణిగిన ఆలయాల సమస్య.**







**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 14,(రిపబ్లిక్ న్యూస్):** హిందువుల మనోభావాలు దెబ్బతీయకండి, ఆలయాల జోలికి వెళ్ళకండి, ఎవరూ ఫిర్యాదు చేయకున్నా ఆలయాల పైకప్పు ఎలా తొలగిస్తారు, బాటసారులకు ఇబ్బంది లేకుండా ఉన్న సమూహ ఆలయాలు తొలగించాలని మీకు ఆలోచన ఎందుకు వచ్చింది, దేవుళ్ళకు నిత్యం సేవచేసే ప్రభుత్వ ఉద్యోగి టీచర్ నారాయణను రైల్వే స్టేషన్ లో ఒక రోజంతా ఎలా నిర్బంధిస్తారు అంటూ రైల్వే అధికారులను నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి ఫోన్ ద్వారా క్లాస్ పీకారు.మంగళవారం నంద్యాల రైల్వే స్టేషన్ కు నూనెపల్లి నుంచి వచ్చే రహదారి పక్కన ఉన్న వినాయక గుడి, నాగుల కట్ట శ్రీవల్లి సమేత సుబ్రహ్మణ్యం స్వామి, పరమేశ్వరుడు, శ్రీ వెంకటేశ్వరస్వామి, సాయిబాబా, శ్రీ లక్ష్మి నరసింహ స్వామి, శ్రీ రాఘవేంద్ర స్వామి, నవగ్రహ చిన్న మండపాలు పూర్వం నుంచి ఏర్పాటు చేసుకొని మూలసాగరం, నూనెపల్లి, సాయిబాబా నగర్, ఎం ఎస్ నగర్, తదితర కాలనీల భక్తులు పూజలు చేసూకుంటూ తమ మొక్కుబడులు తీర్చుకీంటున్నారు.ప్రభుత్వ ఉపాధ్యాయుడు నారాయణ, వారి మిత్ర బృందం ఈ సామూహిక చిరు ఆలయాల్లో ప్రతి పండుగ ఘనంగా జరుపుకొని అటు వెళ్లే బాటసారులకు అన్న ప్రసాద వితరణ చేస్తూ వస్తున్నారు .ఉన్నట్టుండి నంద్యాల రైల్వే డివిజనల్ ఓ అధికారి ఇక్కడ ఈ ఆలయాల గోల ఎలా, వెంటనే వాటిని తీసివేయండి అంటూ నంద్యాల రైల్వే పోలీసులకు ఆదేశాలు ఇవ్వడం, సోమవారం రాత్రి ఆలయాల పర్యవేక్షకుడు నారాయణను రైల్వే పోలీసులు అదుపులోకి తీసుకొని ఆలయాలపై ఉన్న రేకులు ఉటాహుటిన తొలగించారు. ఇది తెలుసుకున్న నూనెపల్లి, మూలసాగరం, రైల్వే స్టేషన్ ప్రాంతం లోని కాలనీల ప్రజలు, హిందూసంఘాల ప్రతినిధులు సుమారు మూడు వందల మంది ఆలయాల వద్దకు చేరుకొని ఎవరికీ ఇబ్బంది లేని మా ఆలయాలు ఎందుకు తొలగిస్తున్నారని రైల్వే పోలీసులు, అధికారులతో వాదనకు దిగారు.రాష్ట్రీయ ధర్మ రక్షా దళ్ నంద్యాల జిల్లా అధ్యక్షులు ఎన్. పి.నవీన్ గౌడ్, చింతలపల్లి వాసు తదితరులు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి ఫోన్ ద్వారా సమస్య తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి రైల్వే అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, దేశ ప్రధాని నంద్యాల జిల్లాకు వస్తున్న సమయంలో ఇలాంటి సరైనవి కాదని, భక్తుల మనోభావాలు కాపాడాలని, తొలగించిన రేకుల షెడ్ వెంటనే వేయాలనీ, పూర్వం నుంచి ఉన్న ఆలయాలు అలాగే యధావిధిగా ఉండేలా రైల్వే అధికారులు చూడాలని కోరడంతో రైల్వే అధికారులు వెనక్కు వెళ్లడంతో సమస్య సద్దుమణిగింది. దీంతో హిందూ సంఘాల ప్రతినిధులు కౌన్సిలర్ ఖండే శ్యాంసుందర్ లాల్, చింతలపల్లి వాసు, శేష సాయి, రంగస్థల కళాకారుడు శివరామిరెడ్డి, కన్నయ్య, బసవరాజు, రాం ప్రసాద్, నాగదీప్, నాగభూషణం, చందు తదితరులు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి ధన్యవాదములు చెప్పారు.

# ప్రధాని నరేంద్ర మోడీ సభను విజయవంతం చేద్దాం

## -జనసేన నాయకులు మారాసు గురుబాబు.



**నంద్యాల బ్యూరో, ఆటో 14, (రిపబ్లిక్ న్యూస్):**ఈ నెల 16వ తేదీ భారత ప్రధాని నరేంద్ర మోదీ ఉమ్మడి కర్నూలు జిల్లా పర్యటన నేపథ్యంలో విచ్చేస్తున్నా సందర్భంగా బహిరంగ సభకు నంద్యాల జిల్లా నంద్యాల నియోజకవర్గంలోని కూటమి నాయకులు, జనసేన కార్యకర్తలు అందరం భారీ జనసమీకరణతో పాల్గొని బహిరంగ సభను పెద్ద ఎత్తున విజయవంతం చేద్దామని నంద్యాల జనసేన నాయకులు మరాసు గురు బాబు పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ తీసుకొచ్చిన జీ.ఎస్టీ 2.0 సంస్కరణలు వాటి వల్ల కలిగే ప్రయోజనాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సి.ఎం చంద్రబాబు నాయుడు , ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని. అందులో ముఖ్య ఉద్దేశంలో భాగంగా ఈ పర్యటనలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు మరియు ఉప ముఖ్యమంత్రి పవణ్ కళ్యాణ్ పాల్గోన్ననున్నారని అన్నారు. పి.ఎం నరేంద్ర మోడీ సభను బాధ్యతగా తీసుకోని నంద్యాల జిల్లాలోని నియోజకవర్గంలోని జనసేన కూటమి నాయకులు కార్యకర్తలు అందరం కలిసికట్టుగా విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు.

# బేడ బుడగ జంగం రిజర్వేషన్ సమస్య ప్రధానమంత్రి దృష్టికీ తీసుకెళతా

**- నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.**



**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 14,(రిపబ్లిక్ న్యూస్):**బేడ బుడగ జంగం కమ్యూనిటీకి మళ్లీ (%SC%) హోదా కల్పించాలని ఇప్పటికే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్ర ప్రభుత్వంకు పంపడం జరిగిందని, తాను కూడా పార్లమెంట్ లో కేంద్ర ప్రభుత్వం దృష్టికీ రెండు సార్లు తీసుకెళ్ళానని, మన నంద్యాల జిల్లా పర్యటనకు వస్తున్న భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడీ దృష్టికి కూడా బేడ బుడగ జంగం ఎస్ సి రిజర్వేషన్ సమస్య తీసుకెళ్లుతానని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.మంగళవారం నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గం కల్లూరు మండలం శ్రీనివాసనగర్ లోని బుడగ జంగం కాలనిలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి పర్యటించి ప్రధాన మంత్రి సభకు తరలిరావాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంచార జాతిగా, బిక్షాటనచేస్తూ జీవనం కొనసాగిస్తున్నారని, ఎంతో మంది ఉన్నత చదువులు కూడా చదివారనీ, ఎస్ సి రిజర్వేషన్ ఉండి ఉంటే ప్రభుత్వం ఉద్యోగం సాధించేవారని, చదువుల్లో 98 శాతం మార్కులు వచ్చిన బేడబుడగ జంగం విద్యార్థులు రిజర్వేషన్ లేక తీవ్రంగా నష్టపోతున్నారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మీకు ఎస్ సి రిజర్వేషన్ కల్పించి న్యాయం చేస్తుందన్న నమ్మకం నాకు ఉందన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము ఒక పురోగతిశీలమైన చర్యగా జె.సి. శర్మ (ఐ.ఏ.ఎస్ రిటైర్డ్) నేతృత్వంలో ఒక ఏకగుణ కమిషన్‌ను ఏర్పాటు చేసిందనీ, కమిషన్ సమగ్రంగా అధ్యయనం చేసి బేడా బుడగ జంగం సామాజిక, ఆర్థిక, విద్యా నేపథ్యాలను పరిగణనలోకి తీసుకుని, ఈ సామాజిక వర్గాన్ని తిరిగి చేర్చాలని సిఫార్సు చేసిందనీ ఆమె అన్నారు.ఈ నివేదిక ఆధారంగా రాష్ట్ర మంత్రివర్గం, శాసనసభ ఏకగ్రీవంగా తీర్మానం చేసి, బేడా బుడగ జంగం కులాన్ని %SC% జాబితాలో చేర్చాలని కేంద్రానికి సిఫారసు చేసిందని, ఈ ఫైల్ లిరిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా (%RGI%), న్యూ ఢిల్లీ కార్యాలయంలో పెండింగ్‌లో ఉందని,%RGI% కార్యాలయంతో దౌత్యంగా చర్చించి, ఈ ప్రక్రియను వేగవంతం చేసేందుకు కృషి చేస్తానన్నారు.ఎలాంటి అనవసర ఆలస్యం లేకుండా, వచ్చే పార్లమెంట్ సమావేశాలలో ఈ బిల్లును ప్రవేశపెట్టినట్లయితే, బెద బుడగ జంగం సామాజిక వర్గానికి నిజమైన న్యాయం జరుగుతుందనీ, ఇతర జాతులకు లభిస్తున్న రక్షణలు, హక్కులు, ప్రయోజనాలు బేడ బుడగ జంగం కులానికి కూడా అందుబాటులోకి వస్తాయన్న ఆశాభావం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బేడ బుడగ జంగం సంఘం రాష్ట్ర అధ్యక్షులు మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

# సాగునీటి రంగ సాంకేతిక నిపుణులు శ్రీ ఎం. సుబ్బరాయుడు మరణం బాధాకరం

## - బొజ్జ దశరథ రామ్ రెడ్డి.



**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 14,(రిపబ్లిక్ న్యూస్):** సిద్దేశ్వరం అలుగు, గుండ్రేవుల రిజర్వాయర్, వేదవతి ఎత్తిపోతల పథకం, తుంగభద్ర వరద కాలువ తదితర అనేక కీలక నిర్మాణాలకు సాంకేతిక నివేదికలను రూపొందించి ప్రభుత్వానికి సమర్పిస్తూ రాయలసీమ అభివృద్ధి పట్ల ఆయన నిరంతర తపనతో పనిచేశారు,ఆయన మరణం రాయలసీమ ప్రగతికి తీరని లోటు అని రాయలసీమ సాగునీటి సాధన సమితి అధ్యక్షులు వదల సీతారామరెడ్డి అన్నారు.ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబానికి మానసిక ధైర్యం కలగాలని భగవంతుని ప్రార్థిస్తున్నా అని ఆయన తెలిపారు.

## ప్రధానమంత్రి పర్యటన సందర్భంగా శ్రీశైలం రహదారి

# రాకపోకలపై తాత్కాలిక ఆంక్షలు






**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 14, (రిపబ్లిక్ న్యూస్):**ఈ నెల 16వ తేదీన భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శ్రీశైలం పుణ్యక్షేత్రాన్ని సందర్శించనున్న నేపథ్యంలో, భద్రతా కారణాల దృష్ట్యా శ్రీశైలం వైపు వెళ్లే రహదారులపై తాత్కాలిక ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మరియు జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ సునీల్ షెరాన్ సంయుక్తంగా మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.భద్రతా ఏర్పాట్లలో భాగంగా అక్టోబర్ 16న ఉదయం 9.00 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు శ్రీశైలం వైపు వాహన రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ సమయంలో హైదరాబాద్ నుండి శ్రీశైలం వైపు ప్రయాణించే భక్తులు, అలాగే దోర్నాల మార్గం ద్వారా శ్రీశైలం చేరుకునే యాత్రికులు తమ పర్యటన ప్రణాళికలను తగిన విధంగా సవరించుకోవాలని సూచించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ట్రాఫిక్ పోలీసులు ఇచ్చే సూచనలు, మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని విజ్ఞప్తి చేశారు.ప్రధానమంత్రి పర్యటన అనంతరం సాధారణ వాహన రాకపోకలు పునరుద్ధరించబడతాయని తెలిపారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ భక్తులందరినీ సహకారం అందించాలని కోరారు.

# శ్రీశైలంలో ప్రధాని పర్యటన.. శ్రీశైల క్షేత్రంలోనికి ప్రవేశించు ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ

**నల్లమల్ల అడవులలో తనిఖీలు ముమ్మురం చేసిన స్పెషల్ పార్టీ, గ్రేహౌండ్స్ సిబ్బంది**





**నంద్యాల క్రైం, అక్టోబర్ 14, (రిపబ్లిక్ న్యూస్):** అక్టోబర్ 16వ తేదీన నంద్యాల జిల్లాలోని శ్రీశైలంనకు ప్రధాని పర్యటన ఉన్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షెరాన్ ఆదేశాల మేరకు శ్రీశైల క్షేత్రంలోకి ప్రవేశించే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు చేయడం జరుగుతుంది. ఇది 24/7 కొనసాగుతుంది. స్పెషల్ పార్టీ సాయుధ బలగాలు శ్రీశైల క్షేత్రం చుట్టుపక్కల గల నల్లమల అడవులలో కూంబింగ్ నిర్వహించడం జరుగుతుంది. ప్రధాని పర్యటించి ప్రాంతాలలో రోడ్డు మార్గంలయందు రోడ్డు ఓపెనింగ్ పార్టీ సిబ్బంది హ్యాండ్ హెల్డ్ మెటల్ డిటెక్టర్ సహాయంతో, పోలీస్ జాగిలాలతో సెర్చ్ ఆపరేషన్స్ నిర్వహించడం జరుగుతుంది. గుడి పరిసరాలలో ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా ఆధ్వర్యంలో మంగళవారం క్యూలైన్లు, భక్తులు వేచి ఉండు కంపార్ట్మెంట్లు, పుష్కరిణి, మాడావీధులు,గుడి పరిసరాలలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయడంతో పాటు వాచ్ టవర్లలో(రూఫ్ టాఫ్ )సిబ్బందిని నియమించి బైనాక్యులర్ ద్వారా నిఘా కట్టుదిట్టం చేయడం జరిగింది. శ్రీశైల క్షేత్రం నందు డార్మెంటరీలు,సత్రాలలో బస చేయుచున్న వ్యక్తుల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించడంతో పాటు కొత్త వ్యక్తులపై అనుమానాస్పద వ్యక్తులపై అనునిత్యం నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ తనిఖీలు నిరంతరం కొనసాగడం జరుగుతుంది.

# ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ వారి ఆధ్వర్యంలో పబ్బతి చిన్మయి శ్రేయ కి సన్మానం






**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 14,(రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల పట్టణానికి చెందిన పబ్బతి వేణుగోపాల్, అపర్ణ దంపతుల కుమార్తె ఫెన్సింగ్ లో ఏషియన్ గేమ్స్ నందు సత్తా చాటిన పబ్బతి చిన్మయి శ్రేయ ను ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ ఘనంగా సన్మానించింది.ఈ క సందర్భంగా నేషనల్ జనరల్ సెక్రెటరీ షోయబ్ రహమాన్ మాట్లాడుతూ తల్లిదండ్రులు ప్రోత్సహిస్తే పిల్లలు మరిన్ని విజయాలు సాధిస్తారన్నారు. రాయలసీమ జోన్ ఇంచార్జ్ డాక్టర్ ఎన్ ఎం డి ఫయాజ్ మాట్లాడుతూ మహిళలు అనుకుంటే సాధించలేనిది ఏది ఉండదని, ఫెన్సింగ్ లో పబ్బతి చిన్మయశ్రయ నంద్యాల పేరు చరిత్రలో నిలబెట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో జ్యోత్స్న,తౌసిఫ్,చిరంజీవి,మహమ్మద్,ముషాహిద్, జయంత్,తదితరులు పాల్గొన్నారు

## ప్రధానమంత్రి సభాస్థలిని పరిశీలించిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.



**నంద్యాల బ్యూరో, అక్టోబర్ 14,(రిపబ్లిక్ న్యూస్):**ఈ నెల 16 వ తేదీ గురువారం భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ పర్యటనలో భాగంగా నంద్యాల జిల్లా పాణ్యం నియోజకవర్గం ఓర్వకల్లు మండలం నన్నూరు టోల్ ప్లాజా సమీపంలోనీ రాగమయూరి వెంచర్ లో జరిగే బహిరంగ సభా స్థలం, వేదికను నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి మంగళవారం సాయంత్రం పరిశీలించారు.శ్రీశైల శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి వార్ల దర్శనం అనంతరం నన్నూరు వద్ద జరిగే భారీ బహిరంగ సభలో భారత ప్రధాన మంత్రి నరేంద్రమోడీ ప్రసంగించనున్నారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు. సభా వేదిక, బయట వివిధ ప్రాంతాల నుంచి వచ్చే వాహనాల పార్కింగ్, తదితర వాటిని ఎంపీ శబరి పరిశీలించి అక్కడే ఉన్న అధికారులతో ఏర్పాట్లపై వివరాలు అడిగి తెలుసుకున్నారు

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# రాయికల్ మున్సిపాలిటీ అధికారులు మాజీ పాలకవర్గం కుమ్మక్కై కోట్ల కుంభకోణం జరిగిందని దాన్ని
# సమగ్రవిచారణ జపించాలని ప్రజావానిలో కలెక్టర్ సత్య ప్రసాద్ కు వినతి పత్రం

## -రాయికల్ మండల ఎమ్మార్పీఎస్ నాయకుడు పాలేపు బాలరాజు ఆరోపణ

**రాయికల్ పట్టణం, అక్టోబర్ 14, ( రిపబ్లిక్ న్యూస్)**

జగిత్యాల్ జిల్లా రాయికల్ మున్సిపాలిటీ నాణ్యతలేని సిసి రోడ్లు మురికి కాలువలు చెట్లు అక్రమంగా నరికి వేయడం గురించి గ్రామపంచాయతీ ఉన్నప్పుడు షెట్బాక్ నిర్మాణం చేసుకున్నారు కానీ రాయికల్ మున్సిపాలిటీ ఏర్పడినా నుండీ 50 నుండి 60 ఫిట్ల సెడ్బ్యాక్ చెయ్యక ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మించిన తర్వాత నిర్మి%శీ%చ్చినట్లు అనుమతులు తీసుకుంటున్నారు అని రాయికల్ మండల ఎమ్మార్పీఎస్ నాయకుడు పాలేపు బాలరాజ్ ఆరోపించారు

జగిత్యాల ప్రజావాణిలో కలెక్టర్ కి ఇచ్చిన వినతి పత్రం కోరారు రాయికల్ పట్టణంలో బైపాస్ రోడ్డులో డివైడర్స్ మధ్య ఏర్పాటుచేస్తున్న డివైడర్స్ యందు నాణ్యత ప్రమాణ%శీ% లేకుండా నిర్మిస్తున్న వాటిపై తగు చర్యలు గురించి అవినీతి అక్రమాలు రాజ్యమేలుతున్నాయి

ఇలా జరుగుతున్న అవకతవకలు మరియు మున్సిపాలిటీ పరిధిలో ఎలాంటి షెట్బాక్ లేకుండా రోడ్డును ఆక్రమించి షాపులముందుకు రేకులు వేసి రోడ్డును పూర్తి ఆక్రమిస్తున్నారనివారి పై తగిన చర్యలు తీసుకోవాలని మున్సిపల్ ఆదాయం రక్షించలాని బాలరాజ్ కోరుతున్నాడు

ప్రమాణాలు పాటించక సిసి రోడ్ల లు నిర్మిస్తున్నారని బాలరాజు ఆరోపించారు రాయికల్ పట్టణంలో విజయనగర్ కాలనీ మండలము ఆఫిస్ ల దగ్గర ప్రగతి పాఠశాల దగ్గర పాత ఎస్బిఐ బ్యాంక్ పక్క వీధిలో మరియు ఇతరత్రా అన్ని వార్డుల యందు గత రెండు సంవత్సరాల నుండి సీ సీ రోడ్లు మరియు సైడ్ మురికి కాలువల యందు నాణ్యత ప్రమాణము లేకుండా కాంటా%శీ%క్టర్ మరియు నలుగురు మాజీ కౌన్సిలర్లు సహాయసహాకరాలు అందిస్తు మురికే కాలువలు వారి ఇష్టమున్నట్టు రోడ్డుపై నుండి నాగుపాము మాదిరిగా నిర్మించారని మురికి కాలువలు బల్రాజ్ అన్నారు

వీటిపై సమగ్రవిచారణ జరిపించి అక్రమార్కులపై చర్యలు తీసుకోవాలనిఅన్నారు






అక్రమంగ చెట్లను రాత్రికి రాత్రి అపోలో హాస్పిటల్ ము%శీ%దు భారత్ గ్యాస్ పక్కన ఎదురుగా టీపాయింట్ దగ్గర అపోలో మెడికల్ ఎస్బిఐ బ్యాంకు ముందు 10 చెట్లను కటికేవాడా సంధిలొ ఎదురుగా చత్రపతి శివాజీ విగ్రహం దగ్గర కొన్ని చెట్లు పాత మున్సిపల్ కార్యాలయం వద్ద నారికి చేట్లు అలా సుమారు 25 చెట్లు పట్టణంలో తొలగించి పర్యావరణ సమతుల్యాన్ని దెబ్బతీస్తున్నారు 11 ఆగష్టు 2025 రోజునా మున్సిపల్ కమిషనర్ ఫిర్యాదు చేసిన తర్వాత కూడా ఇప్పటివరకు మళ్ళీ 20 చెట్లు నరికరాణి అ విషయంగా మున్సిపల్ కమిషనర్ తాసిల్దార్ వచ్చి పరిశీలించారు కానీ చెట్లను నరకడం నిలిపివేయాలేరని ఏపద్దతి చెప్పాకుండా వెళ్లారు ఎవరైనా చెట్లు నరికితే తొలగించకూ%శీ%డా కాల్ చేయడానికి ఒక ప్రత్యేక కాల్ సెంటర్ నెంబర్ ఏర్పాటు చేసినట్లయితే బాగుంటుందని బాల్ రాజ్ అభిప్రాయపడ్డాడు

రోడ్లపై అక్రమంగా నిర్మిస్తున్న సెట్ బ్యాక్ నిర్మనా అనుమతులు లేకున్నా అక్రమ షాపులు నిర్మాణం రాయికల్ పట్టణం గ్రామపంచాయతీ కింద ఉన్నప్పుడు చేపట్టిన షాపులు నిర్మమానాలు చేసుకుంటూ సక్రమంగా ఎప్పుడైతే గ్రామ పంచాయతీ నుంచి మున్సిపాలిటీగా మారిందో అభివృద్ధి మాత్రము లంచాలతో మునిసిపల్ ఆఫీసు అధికారులు పాలకవర్గం ఒక సబ్ ఏజెంట్ ను ఏర్పాటు చేసుకొని ఇష్టానుసారంగా లంచాలు తీసుకోని ఎవరికి ఎంత వచ్చిందని చూసుకోవడమే కాని అభివృద్ధి గురించి మాత్రం చూడలేరని బాలరాజ్ ప్రశ్నిస్తున్నారు ఆరు సంవత్సరాల అక్రమంగా రోడ్ లను ఆక్రమించి ఎ విధమైన నిర్మాణం అనుమతులు లేకుండా అక్రమ షాపులు నిర్మించారు నిర్మాణాలు చేసుకున్న తర్వాత మునిసిపల్ అధికారులకు కంటికి కనిపించలేదా!!

కొంతమంది మున్సిపల్ అధికారులు మాజీ 4 కౌన్సిలర్లతో కుమ్మక్కై నిర్మాణాలు పూర్తి అయిన తర్వాత వారికి నిర్మాణానికిఅనుమతి ఇచ్చి లంచలకు పాల్పడుతు దీనివల్ల ప్రభుత్వం కు గండిపరిచడమే కాకుండా రోడ్లమీద మరి మున్సిపల్ అధికారులు మాజీ కౌన్సిలర్ లు కుమ్మక్కయ్ జేబులు నింపుకున్నారు అని బాల్ రాజ్ అన్నారు

ఈ నలుగురి కౌన్సిలర్ల అవినీతి అక్రమాలపై ఎంక్వ్రీ చేసి కఠినంగా చర్యలు తీసుకోవాలని ఆయన కలెక్టర్ సత్య ప్రసాద్ ను కోరారు

ఎలాంటి అనుమతులు లేకుండ వారి షాప్లా ముందు సుమారు 10 నుండి 15 ఫిట్లా రోడ్డుపై షాపులు ముందు రేకుల నిర్మాణం చేసుకుంటున్నారు ఇలా చేస్తే మోటారువాహనాలకు చాలా ఇబ్బంది కదా ఈ నిర్మాణాలపై మరింత సమగ్ర విచారణ జరిపి మున్సిపల్ సిబ్బందిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పాలేపు బాలరాజు కోరారు

బైపాస్ రోడ్ లొ మధ్యలో ఏర్పాటు చేయుటకు వారు ఇరువైపున డివైడర్లు నిర్మాణం లొ నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడం పట్టానా సుందరీకరణ కొరకు క 20 లక్షలు విచ్చించి నిర్మిస్తున్న డివైడర్లు అవసరం లేదని కావాలని మున్సిపల్ అధికారులు కాంట్రాక్టర్తో కుమ్మక్కై అధిక లంచాలకు పాల్పడుతున్నారని ఆయన ఆరోపించారు రోడ్డు మధ్యలో ఖాళీ స్థలం వదిలిపెట్టి ఇరువైపులా చేపట్టిన నిర్మాణం చేయి సందర్భంలో క్రింద భాగంలో మెటీరియల్ అయ్యే విధంగా గట్టిగా కొట్టిన మాదిరిగా కొట్టకుండా పైపైనే డివైడర్ల నిర్మాణాల ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్ల పైన మరియు మున్సిపల్ సిబ్బంది పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కొరుతున్నారు



నూతనంగా ఏర్పడిన రాయికల్ మున్సిపాలిటికి గత ప్రభుత్వము మొదటి విడుతగా 25 కోట్లురూపాయలు కేటాయించినప్పటికీ రాయికల్ మున్సిపాలిటీ పరిధిలో అభివృద్ధి మాత్రమే కాలేదని కానీ నిదులు మాత్రం ఖర్చు చేయడం జరిగింది కానీ అట్టి రూపాయలు తగిన పనులు ఎక్కుడా రాయికల్ పట్టణంలో కనిపించట్లేదుఅని ఎంఆర్పిఎస్ మండల నాయకులు పాలేపు బల్రాజ్ వీటిని సంబంధించిన ఫోటోలు మరియు వివిధ పత్రికల వార్తాలు జతపరిచి కలెక్టర్కు సమర్పించానాని బాల్రాజ్ తెలిపారు రాయికల్ లో మాత్రం గత పాలకవర్గం మున్సిపల్ అధికారులు లంచాలపై ఆధారపడ్డరు అభివృద్ధి మాత్రం జరపలేరు అని వాళ్లకు బాలరాజ్ జిల్లా కలెక్టర్ ఎంక్వయిరీ కమిషన్కు అన్ని వివరాలు చెప్పుతానని ఈ సందర్భంగా అన్నారు

# సమాచారహక్కుచట్టం,పి,ఐ ఓ,లకు
# ఏపీ ఇన్ఫర్మేషన్ కమిషనర్ అక్షింతలు...

**కుప్పం రిపబ్లిక్ న్యూస్ అక్టోబర్14:**

చిత్తూరు జిల్లా కుప్పం మండల మున్సిపాలిటీకి చెందిన కే.జలపతి మాజీ సమాచార హక్కు చట్టం అవేర్నెస్ సంస్థ జాతీయ ఉపాధ్యక్షులు గతంలో తిరుపతి ఓ ప్రభుత్వ కార్యాలయం నందు 28/10/2023 తేదీన సమాచారం కోసం దరఖాస్తు పెట్టుకోవడం జరిగింది సకాలంలో సంబంధిత శాఖ పబ్లిక్ ఇన్ఫర్మేషన్ ఆఫీసర్ అర్జీదారునికి సమాచారం ఇవ్వకపోగా సదరు విషయంపై అర్జీదారుడు వారి పై అధికారి దృష్టికి 29/11/2023 మొదటఅప్పీలు చేసుకున్నారు, అప్పటికి దరఖాస్తుదారుడు కోరిన సమాచారం పి,ఐ,ఓ, ఇవ్వకపోగా సదరు విషయంపై రెండవ అప్పీలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్,దృష్టికి05/02/2024 తేదీన దరఖాస్తు చేసుకున్నారు తదుపరి ఇన్ని రోజులు తర్వాత 29/09/2025 తేదీన ఏపీఇన్ఫర్మేషన్ కమిషన్ వారు విచారణ తాఖీదు నోటీస్ జారీ చేయడం జరిగింది విషయం తెలుసుకున్న పి,ఐ,ఓ, హుటాహుటిన సమాచారం ఇవ్వడం జరిగింది 14/10/2025 నాడు ఎలక్ట్రానిక్ హైబ్రిడ్ పద్ధతిలో విచారణ సందర్భంగా పి ఐ ఓ లకు ఏపీ ఇన్ఫర్మేషన్ కమిషన్ వారు 6(1)ప్రకారం అర్జీదారుడు దరఖాస్తు ఎప్పుడు చేసుకున్నారు సమాచారం ఎందుకు ఇవ్వలేదు,పి ఐ ఓ నేను దరఖాస్తు చేసుకున్నప్పుడు వేరే చోట్ల విధులు నిర్వహిస్తున్నాను కమిషనర్ ఇక్కడికివచ్చిఎంతకాలమై యింది పి,ఐ,ఓ సమాధానం సుమారు ఒక సంవత్సరం కమిషనర్ వచ్చినప్పటినుండి ఆర్టిఐ ఫైల్ చూడలేదా పి ఐ ఓ మౌనం,అర్జీదారుడు పంపిన మొదటఅప్పీలేట్ అధికారి స.హ.చట్టం కమిషనర్ తమ దృష్టికి విషయం వచ్చినప్పుడు అర్జీదారునికి ఏ విధంగా వారు కోరిన సమాచారం పట్ల స్పందించారు, నేను కూడా అర్జిదానికి సమాచారం ఇచ్చేయమని పి ఐ ఓ కి చెప్పడం జరిగింది ఇంకా ఏదైనా అర్జిదారునికి అర్థం కాలేకపోతే తప్పకుండా మేము సహకరిస్తాము ఈ



మొత్తాన్ని గమనించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమాచార కమిషన్ సంవత్సరకాలం పై సమాచారం ఆలస్యం చేసినందుకు కారణాలు తెలుపవలెను అని సంబంధిత పి ఐ ఓ ను ఆదేశించారు అర్జీదారునికి సమాచారం ఇప్పించినందుకు ఏపీ సమాచార కమిషనర్ వారికి అర్జీదారుడు ధన్యవాదాలు తెలిపారు.

# మెడికల్ కళాశాలలో
# క్రీడా మైదానం ఏర్పాటుకు కృషి

## :సంగారెడ్డి జిల్లా కలెక్టర్

**సంగారెడ్డి జిల్లా**
**అక్టోబర్ 15 ప్రజా రిపబ్లిక్ న్యూస్**

సంగారెడ్డి ప్రభుత్వ మెడికల్ కళాశాలలో క్రీడ మైదానం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులను కలెక్టర్ ప్రావిణ్య ఆదేశించారు. కళాశాల ప్రాంగణంలో ఆధునిక సౌకర్యాలతో కూడిన క్రీడా మైదానం ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజినీరింగ్ శాఖ అధికారులకు సూచించారు. మంగళవారం సంగారెడ్డి ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రాంగణంలో పర్యటించారు







# యువ పునరుజ్జీవనోద్యమ దినోత్సవం..

## నేడు ప్రజల రాష్ట్రపతి ఎ.పి.జె అబ్దుల్ కలాం 94వ జయంతి

**రాయికల్ పట్టణం,అక్టోబర్ 14, ( రిపబ్లిక్ న్యూస్)**

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని ఈరోజు భారత దేశపు యువతను వెన్ను తట్టి ప్రోత్సహించే ఉద్దేశంతో కలలు కనండి.వాటిని సాకారం చేసుకోండి అని పిలుపునిచ్చిన ప్రజల రాష్ట్రపతి గా పేరు పొందిన భారతరత్న మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి నేడు. ఈ సందర్భంగా రాయికల్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురు తెలుగు పండితులు చెరుకు మహేశ్వర శర్మ అందించిన ప్రత్యేక కథనం .

దైనందిన జీవితంలో విజయం సాధించడానికి ప్రతివారు కోరిక, నమ్మకం, ఆశ పెట్టుకోవడం అనే మూడు అంశాలపై పట్టు సాధించాలి అని అబ్దుల్ కలాం తెలిపారు

పాఠకుల్ని ఉత్తేజితులను చేసే తన ఆత్మ కథ వింగ్స్ ఆఫ్ ఫైర్ లాంటి పుస్తకాలు వ్రాసి ప్రజల రాష్ట్రపతిగా పేరు పొందారు.

ఏ.పి.జె. అబ్దుల్ కలామ్ భారత దేశ పదకొండవ రాష్ట్రపతి, క్షిపణి శాస్త్రవేత్త. అతని పూర్తిపేరు అవుల్ ఫకీర్ జైనులబ్దీన్ అబ్దుల్ కలామ్. తమిళనాడు లోని రామేశ్వరంలో 15అక్టోబర్ 1931 లో పుట్టి పెరిగాడు. తిరుచిరాపల్లి లోని సెయింట్ జోసెఫ్ కళాశాలలో భౌతిక శాస్త్రం అభ్యసించాడు. చెన్నైలోని మద్రాస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల నుంచి ఏరోస్పేస్ ఇంజనీరింగ్ పట్టాపొందాడు.

భారత దేశం అంతర్జాతీయ సంబంధాలలో మరింత దృఢమైన నిర్ణయాలు తీసుకుని నిర్ణయాత్మక పాత్ర పోషించాలని కోరుకున్న మహనీయుడు అబ్దుల్ కలాం. తాను సుదీర్ఘ కాలం కృషి చేసి అభివృద్ధి చేసిన అణ్వాయుధ కార్యక్రమం, ప్రపంచ ప్రబల



శక్తిగా భారతదేశ స్థానాన్ని సుస్థిరం చేసే సాధనాల్లో ఒకటిగా అతను భావించాడు. శాస్త్ర సాంకేతిక రంగాలలో అతను చాలా చురుకైన పాత్ర పోషించాడు. బయో ఇంప్లాంట్స్ వాడడం ద్వారా తెలివిని పెంచడానికి ఒక పరిశోధనా కార్యక్రమాన్ని ప్రతిపాదించాడు. అతను ప్రొప్రైటరీ సాఫ్ట్వేర్ కంటే ఓపెన్ సోర్సు సాఫ్ట్వేర్ నే సమర్థించాడు. ఓపెన్ సోర్సు సాఫ్ట్వేర్ ను పెద్ద ఎత్తున వాడడం ద్వారానే సమాచార విప్లవం ఫలాలు ఎక్కువ మందికి అందుతాయని ఆయన విశ్వసించాడు.

అబ్దుల్ కలాం ఒక సాధారణ కుటుంబంలో జన్మించి బాల్యంలో అనేక కష్టాలను ఎదుర్కొని ఒక గొప్ప వ్యక్తిత్వంతో ఎదిగాడు. చిన్న వయసులోనే తనకంటూ ఒక దృఢమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని, దృఢ సంకల్పంతో, ఆత్మవిశ్వాసంతో తన విద్యను కొనసాగించాడు. నిరంతర కృషి ద్వారా, అతను తన లక్ష్యాన్ని సాధించాడు, భారతదేశ ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా వ్యాపింపజేసాడు ప్రజల గౌరవాన్ని పొందాడు.

అబ్దుల్ కలామ్ 40 విశ్వవిద్యాలయాల నుండి 7 గౌరవ డాక్టరేట్లను పొందాడు. ఇస్రో, డిఆర్డిఓలతో కలిసి పని చేసినందుకు ప్రభుత్వానికి శాస్త్రీయ సలహాదారుగా ఆయన చేసిన కృషికి భారత ప్రభుత్వం 1981 లో పద్మ భూషణ్, 1990 లో పద్మ విభూషణ్ పురస్కారం అందజేసి సత్కరించింది. భారతదేశంలో రక్షణ సాంకేతిక పరిజ్ఞానం యొక్క శాస్త్రీయ పరిశోధన, ఆధునీకరణకు చేసిన కృషికి 1997 లో కలామ్ భారతదేశపు అత్యున్నత పౌర గౌరవం భారతరత్న పురస్కారాన్ని అందుకున్నాడు. 2013 లో "అంతరిక్ష-సంబంధిత పథకానికి నాయకత్వం వహించి విజయవంతంగా నిర్వహించినందుకు" అమెరికాకు చెందిన నేషనల్ స్పేస్ సొసైటీ నుండి వాన్ బ్రాన్ అవార్డును అందుకున్నాడు.

27 జూలై 2015 లో అబ్దుల్ కలామ్ మరణం తరువాత అనేక నివాళులు అందుకున్నాడు. అతని పుట్టినరోజైన అక్టోబరు 15 ను తమిళనాడు రాష్ట్ర ప్రభుత్వం యువ పునరుజ్జీవనోద్యమ దినోత్సవంగా జరుపుతుంది

అబ్దుల్ కలామ్ జీవితం భావితరాలకు తరానికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని చెరుకు మహేశ్వర శర్మ వివరించారు

# ఎఫ్ టి ఎల్ బఫర్ జోన్ లో నిర్మించిన
# పౌల్ట్రీ ఫారాన్ని వెంటనే కూల్చివేయాలని డిమాండ్



**ఆందోల్ అక్టోబర్ 14( రిపబ్లిక్ న్యూస్ )**

అందోల్ మండలంలో గల అల్మయిపేట్ అందోల్ శివార్ మధ్యలో ఉన్నటువంటి సర్వేనెంబర్ 511 512 నెంబర్ లో గల ప్రభుత్వ భూమిలో గీత పౌల్ట్రీ వారాన్ని నిర్మించారని 6 7 నెలల నుంచి ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేస్తా ఉన్నాం ఈ సందర్భంగా పి మొగులయ్య మాట్లాడుతూ ఎఫ్ టి ఎల్ బఫర్ జోన్లో అక్రమంగా నిర్మించిన గీత పౌల్ట్రీ పారాన్ని కూల్చివేసి తగు చర్యలు తీసుకొని న్యాయం చేయాలని స్థానిక సంగారెడ్డి కలెక్టర్ గారికి అదేవిధంగా స్థానికంగా ఉన్న ఎమ్మార్వో గారికి ఇరిగేషన్ అధికారికి పలుమార్లు ఫిర్యాదులు చేస్తే గీత పౌల్ట్రీ పారాన్ని సందర్శించి ఇరిగేషన్ అధికారులతో కొలతలు చేపట్టి ఇట్టి గీత పౌల్ట్రీ ఫారం ఎఫ్టిఎల్ బఫర్ జోన్ లో ఉన్నదని వాళ్ళ నిర్ధారణ చేయగా ఇప్పటివరకు దానిపై చర్యలు తీసుకోవడంలో అధికారులు విఫలమయ్యారని ధైర్యబలం అధికార బలం అన్ని విధాల మా దగ్గర ఉన్నదని ఉద్దేశంతో వాళ్లు ధైర్యంగా ఉన్నారు కానీ ప్రజల ప్రభుత్వం అని చెప్పుకునే ఈ ప్రజా నాయకులకు ఈ స్థానికంగా ఉన్నటువంటి మినిస్టర్ గారి దృష్టికి ఈ సమస్య కంటికి కనబడడం లేదా

## రిమ్మ గ్రామంలో ఘనంగా బోగి ఎతమ్మ దేవతకు పూజలు.




**రిమ్మ 14 అక్టోబర్ ( ప్రజా రిపబ్లిక్ న్యూస్):** ఈరోజు సిరికొండ మండలం రిమ్మ గ్రామంలో ఆదివాసి సోదరులు ఘనంగా భోగి ఏతమ్మ దేవతకు పూజలు చేశారు. పూజ కార్యక్రమం అనంతరం పండుగ ప్రారంభం ప్రతిసంవత్సరం జరిగేటటువంటి గుస్సాడి కోలాటం, సాంస్కృతి సంప్రదాయంలో భాగంగా దీపావళి పండుగను పురస్కరించుకొని మంగళవారం గ్రామంలోని గుస్సాడీ టోపీలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈరోజు నుండి దీపావళి పండగ పనులు ప్రారంభం చేయడం జరిగింది,గ్రామ పెద్దలు, సిడం. శంకర్ పటేల్ పెందుర్. పర్లాద్,మర్శకోల. అమృత్ రావ్, సిడాం. సీతారామ్, సిడాం. దేవురావ్,పెందూర్.రాములు, సిడం. లాల్ సాబ్,మాజీ సర్పంచ్ పెందూర్. అనీల్ కుమార్, మహిళలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం సేకరణలో అక్రమాలకు తావిస్తే క్రిమినల్ కేసులు

### -జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్




**మెదక్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 14( రిపబ్లిక్ న్యూస్)**
రామాయంపేట మండలం కోనాపూర్ గ్రామంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లాలో 498 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటుకు ప్రణాళిక సిద్ధం చేశామని,అందులో 430 వరి కొనుగోలు కేంద్రాలు ఇప్పటికే మొదలయ్యాయి అని అన్నారు. 10 కేంద్రాలకు వరి ధాన్యం రావడం మొదలైంది అన్నారు. దీపావళి తర్వాత మరింతగా వరి ధాన్యం కేంద్రాలకు వచ్చే అవకాశం ఉన్నందున పటిష్టంగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించే విషయంలో అక్రమాలకు తావిస్తే క్రిమినల్ కేసులు పెడతామని కలెక్టర్ రాహుల్ రాజ్ హెచ్చరించారు. అకాల వర్షాలకు ధాన్యం తడిసిపోకుండా కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు, గన్నీ బ్యాగులు అందుబాటులో ఉంచాలని, బాగా ఆరబెట్టిన, శుభ్రపర్చిన ధాన్యం మిల్లులకు పంపాలని అన్నారు. తూకం యంత్రాలు, గ్రెయిన్ క్యాలిపర్స్, తేమ కొలిచే యంత్రాలు వంటివి సరిపడా అందుబాటులో ఉండాలన్నారు.

ధాన్యం సేకరణకు అవసరమైన గన్నీ బ్యాగులను అన్ని కేంద్రాలలో సమకూర్చమన్నారు. రైతుల నుండి ధాన్యాన్ని త్వరగా సేకరించి త్వరగా రైతులు అకౌంట్లో డబ్బులు పడేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం గ్రామంలో నిర్మాణంలో ఉన్నలి ఇందిరమ్మలిఇండ్లలిను పరిశీలించారు. నాణ్యత ప్రమాణాలను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్**

ధాన్యం సేకరణకు కంట్రోల్ రూమ్లి ను కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ప్రారంభించారు . ధాన్యం సేకరణకు ఏదైనా సమస్యలు ,అవసరాలు ,సూచన ఉన్నట్లయితే కంట్రోల్ రూమ్ నెంబర్ 9281103685 ను సంప్రదించవచ్చని తెలిపారు. కంట్రోల్ రూమ్ ఏర్పాటు కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, నిత్యానందం, జగదీష్, తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు లేని గ్రామాలను తీర్చిదిద్దుదాం

**- జిల్లాలోని 50 గ్రామాల్లో కార్యక్రమాలు**

**- క్షేత్రస్థాయిలో అధికారులు సహకరించేలా చర్యలు తీసుకోవాలని వినతి**

**- సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



**వికారాబాద్ అక్టోబర్ 14 (రిపబ్లిక్ న్యూస్)**
వికారాబాద్ జిల్లాలో బాల్యవివాహాలు లేని గ్రామాలను రూపుదిద్దేందుకు ప్రభుత్వపరంగా తమకు సహాయ సహకారాలు సహకరించాలని సాధన ఎన్జీఓ జిల్లా కోఆర్డినేటర్ రమేశ్ కోరారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను కలిసి రిక్వెస్ట్ లెటర్‌ను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కోఆర్డినేటర్ రమేశ మాట్లాడుతూ.. భారత ప్రభుత్వ మహిళా, శిశు అభివృద్ధి శాఖ మంత్రి అన్నపూర్ణ దేవి బాల్యవివాహాల నిర్మూలన ప్రచార ఉద్యమాన్ని ప్రారంభించారని తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలోని 50 గ్రామాల్లో 100 రోజులపాటు బాల్యవివాహాల ముక్త్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు. బాల్య వివాహాలు లేని గ్రామాలను రూపుదిద్దేందుకు అన్ని పంచాయతీల్లో సమావేశాలు ఏర్పాటు చేస్తూ, బాల్య వివాహాలు లేని వెల్లడించారు. జిల్లాలో బాల్య వివాహాలు నిర్మూలనకు, బాలల హక్కుల కోసం పనిచేసే తమకు ప్రభుత్వపరంగా క్షేత్రస్థాయిలో అధికారులు సహకరించేలా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. అంతకుముందు జిల్లా కోర్టులో డిస్టిక్ లీగల్ సర్వీస్ అథారిటీ కార్యాలయంలో సైతం ప్రతిని అందజేశారు. గ్రామాల్లో నిర్వహించే బాల్యవివాహాల నిర్మూలన కార్యక్రమాలకు తమ మద్దతు ఉంటుందని డీఎల్ఎస్ఎ ప్రతినిధులు తెలిపారని రమేశ్ చెప్పారు. ఈ కార్యక్రమంలో సాధన సంస్థ ప్రతినిధులు నర్సింహులు, గుమ్మడి రమేశ్ తదితరులు ఉన్నారు.

## ప్రజాతంత్ర హక్కులను కాలరాస్తున్న బిజెపి సర్కార్

**- బోత్ వారసంతలో ఓటు చోరీపై కాంగ్రెస్ నాయకులు సంతకాల సేకరణ.**





**బోత్ 14 అక్టోబర్ ( ప్రజా రిపబ్లిక్ న్యూస్):** బోత్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వారసంతలో ఓట్ చోరీ ప్రచారాన్ని నిర్వహించారు.కేంద్రంలో అధికారంలో ఉన్న భాజపా ప్రభుత్వం ప్రజాస్వామ్య, రాజ్యాంగ హక్కు అయినటువంటి ఓటు హక్కును దొంగలించి అధికారంలోకి వచ్చిందని కాంగ్రెస్ పార్టీ నేతలు దుయ్యబట్టారు.ఏఐసిసి పిలుపుమేరకు బోథ్ మండల కేంద్రంలో ఓట్ చోరీకి వ్యతిరేకంగా వారసంతలో వివిధ వర్గాల వారిని కలిసి ఎన్నికల కమిషన్, బిజెపి పార్టీ చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో అత్యుత్తమ భాగస్వామ్యంతో ప్రభుత్వాలను ఎన్నుకునే ఓటు హక్కును బిజెపి ప్రభుత్వం తన వ్యతిరేక శక్తులను గుర్తించి అక్రమ మార్గాల్లో వారి ఓట్లను తొలగిస్తూ, అధికారంలోకి వస్తుందని దానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకుడు, పార్లమెంట్లో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఎన్నికల కమిషన్ తప్పులను సాక్షాలతో ప్రజల ముందు పెట్టాడని గుర్తు చేశారు.స్వయం ప్రతిపత్తిగా ఉండవలసిన ఎన్నికల సంఘం బిజెపి పార్టీకి అనుకూలంగా మారి ప్రజాతంత్ర హక్కులకు విఘాతం కలిగిస్తుందని ఇది రాజ్యాంగ వ్యతిరేకమని ప్రజాస్వామ్య హక్కుల కాపాడడం కోసం కాంగ్రెస్ పార్టీ ముందుంటుందని, దొంగ ఓట్లను, ఓట్ చోరిని అడ్డుకొని తీరుతామని, రానున్న ఎన్నికల్లో కేంద్రంలో అధికారంలోకి వస్తామనికాంగ్రెస్ నేతలు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో బోథ్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ భోద్దు గంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి, మాజీ ఎంపిటిసి చట్ల ఉమేష్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్, దళిత కాంగ్రెస్ మండల అధ్యక్షులు మల్యాల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ల పోరాటం పై కురుమ సంఘం సంపూర్ణ మద్దతు.



**వికారాబాద్ జిల్లా అక్టోబర్ 14 (రిపబ్లిక్ న్యూస్)**
బీసీ రిజర్వేషన్ల సాధనకై తాండూరు డివిజన్ కురుమ సంఘం నాయకులు సంపూర్ణ మద్దతు తెలిపారు. తమ హక్కుల కోసం రాజీలేని పోరాటానికి సిద్ధమని దీనిపై ఎంతకైనా పోరాటానికి సిద్ధమని అన్నారు. మంగళవారం తాండూర్ పట్టణ కేంద్రంలో కురుమ సంఘం నాయకులు సమావేశాన్ని నిర్వహించారు ఈ సమావేశంలో పలువురు మాట్లాడుతూ కేవలం స్థానిక సంస్థల్లోనే కాక, విద్యా మరియు ఉద్యోగ రంగాల్లో కూడా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు తక్షణమే అమలు చేయాలని కురుమ సంఘం నాయకులు డిమాండ్ చేశారు.రిజర్వేషన్ల సాధనను బీసీలు తమ హక్కుగా భావించాలని పిలుపునిచ్చారు. ఈ విషయంలో ఎలాంటి వెనకడుగు వేసేది లేదని స్పష్టం చేశారు. బీసీ హక్కుల సాధనకై చేపట్టే ప్రతి ఉద్యమానికి కురుమ సంఘం తోడుగా, నీడగా ఉంటుందని, ఇందుకోసం ఎక్కడిదాకా అయినా ఉద్యమిస్తామని నాయకులు నిస్సందేహంగా ప్రకటించారు.

బీసీల హక్కుల కోసం ఈ నెల 18న తలపెట్టిన బీసీ బంద్‌కు తాండూరు డివిజన్ కురుమ సంఘం సంపూర్ణ మద్దతు తెలియజేసింది. రిజర్వేషన్ల విషయంలో ప్రభుత్వ వైఖరి స్పష్టంగా లేకపోతే, భవిష్యత్తులో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని వారు హెచ్చరించారు. బీసీల పోరాటాన్ని ప్రభుత్వం తేలికగా తీసుకోరాదని, లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని కురుమ సంఘం నాయకులు ఘాటుగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోపాల్, నాగారం జగదీష్, పూజారి పాండు, మల్లప్ప, హనుమయ్య, మల్కప్ప తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు ఎన్నికైన విద్యార్థికి స్వర్ణకార చేతివృత్తుల సంఘం ఘనసన్మానం.



**మల్లాపూర్ అక్టోబర్ 13 ( రిపబ్లిక్ న్యూస్ )** మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన సార రుత్విక్ జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయికి ఎంపికైనందున మల్లాపూర్ స్వర్ణకార చేతివృత్తుల సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం చేయడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో స్వర్ణకార సంఘం అధ్యక్షుడు బెజ్జారపు గంగాధర్ మాట్లాడుతూ భవిష్యత్తులో రిత్విక్ అనేక విజయాలు సాధించాలని, అలాగే ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, అలాగే నేటి విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని సూచిస్తూ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపినారు. ఇట్టి కార్యక్రమంలో జగిత్యాల జిల్లా స్వర్ణకార సంఘం ఉపాధ్యక్షులు ఎగ్యారపు శ్రీనివాస్, జిల్లా సంయుక్త కార్యదర్శులు తిప్పర్తి కిషన్, సింహరాజు నరేష్, అలాగే సంఘ సభ్యులు తుమ్మనపల్లి శ్రీనివాస్, బెజ్జారపు తిరుపతి, బెజ్జారపు శ్రీనివాస్, కట్ట వీరేంద్ర చారి, గన్నరపు రమేష్, ఎగ్యారపు వెంకటరమణ, దురిశెట్టి రాజేష్, దురిశెట్టి శ్రీనివాస్, ఆకోజి వెంకటరమణ అలాగే విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## చంటి రావుల కిరణ్ డిక్కీ సమస్త మాజీ చైర్మన్ కో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మన్నే పరిపూర్ణ



**ఆందోల్ అక్టోబర్ 14( పబ్లిక్ న్యూస్)**
ఆందోల్ నియోజకవర్గం వట్టిపల్లి మండలం పోతుల గూడ గ్రామం చెందిన బి ఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చంటి రావుల కిరణ్ ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని నియోజకవర్గంలో ఉన్నటువంటి పార్టీలకు అతీతంగా జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది నియోజకవర్గంలో ఎవరికైనా ఆపద వస్తే నేనున్నానంటూ ముందుకు వచ్చే నాయకుడు ముఖ్యంగా యువ నాయకుడు ఆర్థికంగా ప్రజాసేవలో ముందుండే నాయకుడు ఎలాంటి ఆర్భాటాలకు పోనీ వ్యక్తిగా పేరు ఉన్న నాయకుడిగా ప్రసిద్ధిగాంచి నియోజకవర్గంలో కాకుండా రాష్ట్ర లెవెల్లో ప్రజా ఆదరణ ఉన్న వ్యక్తి చంటి రావుల కిరణ్ ఇప్పుడున్న సమాజానికి ఇలాంటి నాయకుడు కావాలని కోరుకుంటున్నా యువతరం కాబట్టి నియోజకవర్గంలో ఉన్నటువంటి యువత ఆయన యొక్క జన్మదిన శుభాకాంక్షలు తెలపడానికి ఆయన యొక్క సొంత గ్రామానికి వెళ్లి శుభాకాంక్షలు తెలపడం జరిగింది

## ఇటిక్యాల మోడల్ స్కూల్ నుండి సంగా రెడ్డి పటాన్ చెరువులో కబడ్డీ పోటీలకు వేముల తన్విక ఎంపిక



**రాయికల్ పట్టణం, అక్టోబర్ 14, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ మండలం ఇటిక్యాల మోడల్ స్కూల్ నుండి ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి అండర్ 14 గర్ల్స్ కబడ్డీ పెద్దపల్లి లో జరిగాయి. జగిత్యాల బాలికల జట్టు మొదటి స్థానంలో , బాలుర జట్టు ద్వితీయ స్థానంలో నిలిచాయి.. బాలికల జట్టులో ఉత్తమ ప్రదర్శన చేసి సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు లో ఈ నెల 16 న జరిగే రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీకి వేముల తన్వి ఎంపిక అయినది అని వ్యాయామ ఉపాధ్యాయుడు వి. కిషోర్ కుమార్ తెలిపరు విద్యార్థి వేముల తన్వి నీ వ్యాయామ ఉపాధ్యాయునీ ప్రిన్సిపల్ కొల్లూరి సంతోష్ కుమార్ మరియు ఉపాధ్యాయుల బృందం గ్రామ పెద్దలు అభినందించారు..

## ఎమ్మెల్యే గారు జనాల ప్రాణాలు పోతున్నాయి పట్టించుకోండి.!!

**బైపాస్ పై ఉన్న శ్రద్ధ... రాష్ట్ర రాజధాని వెళ్లే రోడ్డు పై కూడా పెట్టండి ..**

**బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సుదర్శన్ గౌడ్..**



**తాండూరు అక్టోబర్ 14 (రిపబ్లిక్ న్యూస్)**తాండూరు బైపాస్ రోడ్డు భూ నిర్వాసితుల పరిహారం కోసం చూపిన శ్రద్ధ మాదిరిగానే తాండూరు నుంచి హైదరాబాద్ కు వెళ్లే రోడ్డు పై కూడా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి శ్రద్ధ చూపాలని వికారాబాద్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు గోరెపల్లి సుదర్శన్ గౌడ్ అన్నారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు..స్థానిక ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి గారు బైపాస్ రోడ్డు భూ నిర్వాసితుల పరిహారం కోసం చేసిన కృషిని స్వాగతిస్తున్నట్లుగా తెలిపారు. కానీ ముఖ్యంగా తాండూరు నుంచి హైదరాబాద్ వెళ్లే రాష్ట్ర రాజధాని రోడ్డు నరకంగా మారిందని అన్నారు. ప్రయాణం చేయాలంటేనే ప్రాణాలను అరచేతిలో పెట్టుకోవాల్సి గా రోడ్డు మారిందని అన్నారు అంబులెన్స్ లు సైతం వెలలేని పరిస్థితి ఏర్పడిందని, దీనిపై ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి శ్రద్ధ చూపాలని హెగ్దేవా చేశారు. ఇటీవలనే ఆటో బోల్తా పడి అంబులెన్స్ టైర్లు ఊడిపోయి ప్రమాదంలో దెబ్బతిన్న బాధితులు జిల్లా ఆసుపత్రిలో వైద్యం తీసుకుంటున్న విషయాన్ని గుర్తు చేశారు. బైపాస్ పై ఉన్న శ్రద్ధ తాండూరు నుంచి రాష్ట్ర రాజధానికి వెళ్లే రోడ్డుపై చూపాలని అన్నారు. రోడ్డు నిర్మాణ పనులను వెంటనే చేపట్టాలని డిమాండ్ చేశారు.

## తట్లావాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తెలుగు ఉపాధ్యాయుడు దుంపేట జగన్ ఆకస్మిక మృతి



**రాయికల్ పట్టణం, అక్టోబర్ 14, ( రిపబ్లిక్ న్యూస్)**
జగిత్యాల జిల్లా రాయికల్ మండలం తాట్లవాయి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ తెలుగు విధులు నిర్వహిస్తున్న దుంపెట జగన్, సోమవారం సాయంత్రం ఆకస్మికంగా మృతి చెందారువారి ఆత్మకు శాంతి చేకూరాలని తాట్లవాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోగ రమేష్ ఉపాధ్యాయ బృందం తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం సభ్యులు నాయకులు చెరుకు మహేశ్వర శర్మ మండలం లోని వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తెలుగు పండితులు అశ్రు నివాళులు అర్పించారు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.